
RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 152 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శనివారం,డిసెంబర్,6,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 152 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Saturday,December,6,2025 | PAGES : 8 RS : 4 /- |



ఒకే కారులో..

## మోదీ-పుతిన్

### ప్రపంచానికి స్ట్రాంగ్ మెస్సేజ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 5, : రెండు రోజుల పర్యటన కోసం భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఘనస్వాగతం లభించింది. పాలెం ఎయిర్ పోర్టులో ప్రధాని నరేంద్ర మోదీ ప్రోటోకాల్ పక్కనబెట్టి పుతిన్‌కు స్వాగతం పలికారు. పుతిన్ పర్యటనను ప్రపంచ దేశాలు నిశితంగా గమనిస్తున్నాయి. పుతిన్ విమానం ఢిల్లీలో ల్యాండ్ కావడానికి ముందు ప్రముఖ ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్ రాడార్ 24 ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించింది. ప్రపంచంలోనే అత్యధికంగా ట్రాక్ చేయబడిన విమానంగా పుతిన్ ప్రయాణించిన విమానం నమోదైంది. ఈ పర్యటనపై ప్రపంచ దేశాలు ఎంత దృష్టి సారించాయో అనడానికి ఇదే నిదర్శనం.

సాగుకు ఉచిత కరెంటుపై పేటెంట్ హక్కు ఉన్నది

# కాంగ్రెస్ కు మాత్రమే

నర్సంపేటలో పలు అభివృద్ధి పనులకు

## సీయం రేవంత్ శంకుస్థాపన

**వరంగల్,డిసెంబర్ 5,తెలంగాణ దిశ :** మీ ఓటును ఆయుధంగా మార్చిగడీల పాలనను కూల్చారని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తవుతుందని అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో సిఎం రేవంత్ పర్యటించారు. రూ. 532 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు, రూ. 200 కోట్లతో నిర్మించే యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వరంగల్ గడ్డకు చెందిన ఎందరో వీరులు తమ పరాక్రమాన్ని ప్రపంచానికి చూపారని, కాకతీయ యూనివర్శిటీ పోరాటాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తాయని తెలియజేశారు. తెలంగాణ వస్తే.. సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ జిల్లా ప్రజలు కూడా ఆశించారని, కుర్చీలో కూర్చున్న వారి ఆస్తులు పెరిగాయి.. కానీ ప్రజల జీవితాలు మారలేదని విమర్శించారు. వరి వేస్తే.. ఉరి వేసుకున్నట్లే అని ఆనాటి మాజీ సిఎం కెసిఆర్ అన్నారని, కాంగ్రెస్ వస్తే.. కరెంటు ఉండదని, ఆనాటి సిఎం ప్రచారం చేశారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం మాత్రం.. రైతు పండించిన చివరి గింజ వరకు కొంటోందని, కాంగ్రెస్ వస్తే.. రైతుబంధు బంద్ అవుతుందని ప్రజలను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరిన్ని కనుగొనండి స్థానిక ఎన్నికల సమాచారం సేవలు కెరీర్ గైడెన్స్ పర్యావరణ అనుకూల ఉత్పత్తులు ఆంధ్రప్రదేశ్ వార్తలు సేవ ఆన్‌లైన్ వార్తాపత్రిక ఆన్‌లైన్ న్యూస్ స్థానిక వ్యాపార ప్రకటనలు హైదరాబాద్ చరిత్ర పుస్తకాలు వాషింగ్ మెషిన్ మరమ్మతు సేవలు లైఫ్ స్టైల్ కాంగ్రెస్ పవర్ లోకి వచ్చాక.. రాష్ట్రాన్ని



దోచుకున్న వారి పవర్ మాత్రమే కట్‌అయిందని సిఎం పేర్కొన్నారు. సాగుకు ఉచిత కరెంటుపై పేటెంట్ హక్కు ఉన్నది కాంగ్రెస్‌కు మాత్రమేనని కొనియాడారు.గత సీజన్ లో9రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతు భరోసా కింద ఇచ్చామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.



మళ్లీ ఉగ్రవాద దాడులు..

## దేశం లో హై అలర్ట్

న్యూఢిల్లీ,డిసెంబర్ 5: దేశంలో ఉగ్ర కార్యకలాపాలు చాప కింద నీరులా పెరుగుతున్నాయి. వేర్వేరు ఘటనలు వరుసగా బయటపడుతున్నాయి. అయితే అన్ని ఘటనలకూ ఒకే లింక్‌ఉన్నట్లు తెలుస్తోంది. డిసెంబర్ లేదా జనవరి 26 తేదీలను లక్ష్యంగా ఉగ్రవాద విజృంభణలు సాగుతు న్నట్లు తెలుస్తోంది. బెంగాల్ నుంచి గుజరాత్ వరకు, ఢిలీ, కశ్మీర్, ఫరీదాబాద్, రాజస్థాన్ వంటి ప్రాంతాలలో పేలుళ్ల కోసం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.







ఆర్‌బిఐ మరోమారు కీలక

# నిర్ణయం

- రెపోరేటును మరో 25 బేసిన్ పాట్లు తగ్గింపు
- తాజా నిర్ణయంతో తగ్గనున్న రుణాల వడ్డీలు

ముంబై, డిసెంబర్5 : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త ప్రకటించింది. కీలక వడ్డీ రేట్లను మరో 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గిస్తున్నట్టు పేర్కొంది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. అయితే.. ఈ ఏడాదిలో ఇప్పటికే వడ్డీ రేట్లపై ఆర్బీఐ ట్రిపుల్ బొనాంజా ప్రకటించింది. ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో కీలక వడ్డీరేట్లపై 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. ఆ తర్వాత జూన్ నెలలో మరోసారి ఏకంగా 50 పాయింట్ల మేర కోత విధించింది. దీంతో 2025 ఏడాదిలోనే మొత్తం రెపో రేటు 1.25 మేర తగ్గింది. మొత్తంగా ఏడాది ముగింపు దశలో ఈ ఏడాది ఇప్పటికే వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన ఆర్‌బీఐ.. మరోసారి గుడ్‌న్యూస్ చెప్పింది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. రూపాయి పతనం కొనసాగుతున్నప్పటికీ ద్రవ్యోల్బణం కనిష్ఠ స్థాయికి పడిపోవడం, వృద్ధిరేటు పెరగడంతో రేట్ల కోత చేపట్టినట్లు మల్హోత్రా వెల్లడించారు. వడ్డీ రేట్లను తగ్గించడంతో గృహ, వాహన రుణ గ్రహీతలకు మరికొంత ఉపశమనం లభించినట్లయ్యింది. జీఎస్టీ హేతుబద్ధీకరణతో కొనుగోళ్లు పెరగడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.2శాతం వృద్ధి నమోదైంది. దీంతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ వృద్ధి రేటు అంచనాలను 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచుతున్నాం. ద్రవ్యోల్బణం కూడా తగ్గుముఖం పట్టింది. అందువల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాలను 2.6శాతం నుంచి 2 శాతానికి తగ్గిస్తున్నాం అని ఆర్‌బిఐ గవర్నర్ వివరించారు. రూ.1 లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీస్‌ల విక్రయాల కోసం ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్‌ను నిర్వహించాలని నిర్ణయించాం. విదేశీ మారక నిల్వలు 686 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఇవి ఉపయోగపడతాయి. తాజాగా రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గడంతో 5.50 శాతంగా ఉన్న రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. దీంతో వడ్డీ రేట్ల తగ్గింపుతో దేశ వ్యాప్తంగా బ్యాంకులు తమ లోన్ వడ్డీ రేట్లను త్వరలోనే సవరించనున్నాయి.

శ్రీలంకను కుదిపేసిన

## దిత్వా తుఫాన్

**ఇప్పటి వరకూ 486 మంది మృత్యువాత**
**సుమారు 341 మంది ఆచూకీ గల్లంతు**

కొలంబో,డిసెంబర్5 : దిత్వా తుఫాన్ ద్వీప దేశం శ్రీలంకను భారీగా కుదిపేసింది. తుఫాను బీభత్సానికి కుండపోత వర్షాలు కురిశాయి. దీంతో ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. ఇళ్లు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక పట్టణాలు పూర్తిగా నీట మునిగాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం.. 20 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది. దిత్వా తుఫాను బీభత్సానికి భారీగా ఆస్తి ప్రాణ నష్టం సంభవించింది. నవంబర్ 16 నుంచి ఇప్పటి వరకూ 486 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 341 మంది ఆచూకీ గల్లంతయింది. ఈ సంక్షోభ సమయంలో భారత దేశం శ్రీలంకకు అండగా నిలుస్తోంది. 'ఆపరేషన్ సాగర్ బంధు' పేరుతో మానవతా సాయాన్ని అందజేస్తోంది. జాతీయ విపత్తు స్పందన దళం , భారత వాయు సేన ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయి.



ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

## మా లక్ష్యం

- అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్థుల నివాసాలు

- హిల్ట్ పాలసీపై కెటిఆర్‌వి అర్థం లేని విమర్శలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీ డియా సమావేశంలో ఆయన మా ట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే బాధ్యత తీసుకు న్నట్లు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్ల లో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిర మ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ,జీప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని పొంగులేటి తెలిపారు.



ఏకపక్షం అవుతున్న పంచాయితీ

## ఎన్నికలు

- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తొలివిడత 20 గ్రామాల సర్పంచ్ లు ఏకగ్రీవం

- 3682 వార్డులో 1045 వార్డు సభ్యులు ఏకగ్రీవం
- రెండు, మూడో విడతలో భారీగా ఏకగ్రీవం కానున్న పంచాయితీలు
- ఏకగ్రీవమైన పంచాయితీలపై ప్రత్యేక దృష్టి పెట్టిన అధికారులు
- ఉపసర్పంచ్ ని ఎన్నుకునే పనిలో నిమగ్నమైన ఏకగ్రీవమైన పంచాయితీలు

**కరీంనగర్,తెలంగాణ దిశ :** తెలంగాణలో పంచాయతీ పోరు పీక్ స్టేజ్ కి చేరింది. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ఇక ఏకగ్రీవాలపై రాజకీయ పార్టీల నాయకులతో పాటు గ్రామ పెద్దలు ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రలోభాలకు, వేలం పాటలకు తావు లేకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టడంతో రహస్యమంతనాలు గ్రామ అభివృద్ధి పేరుతో ఇప్పటికే పలు గ్రామాల సర్పంచ్ పదవులు, వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1224 గ్రామ పంచాయితీలు ఉండగా తొలి విడత పోలింగ్ జరిగే 398 గ్రామాల్లో సర్పంచ్, వార్డులకు ఒక్కొక్క నామినేషన్ వచ్చిన 20 గ్రామాల సర్పంచ్ లు, 1045 వార్డులు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. తొలి విడతలో 8 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ తోపాటు వార్డులన్ని ఏకగ్రీవం కావడంతో అక్కడ ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

# ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు...!

- 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు ఉద్యమం చేద్దాం
- తీన్మార్ మల్లన్న

- గాంధీ ఆసుపత్రి ఎదుట మూడు గంటల పాటు ధర్నా...
- బీసీ నేతల అరెస్ట్...







**సికింద్రాబాద్, డిసెంబర్ 05, (తెలంగాణ దిశ) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో జరుగుతున్న కాల యాపనను నిరసిస్తూ ఆత్మ హత్యకి పాల్పడిన ఈశ్వర్ సాయి చారి మృతి చెందడంతో బీసీ వర్గాలు ఆగ్రహించాయి. గాంధీ ఆసుపత్రి ఎదుట శుక్రవారం ధర్నాకు దిగారు. దీంతో గాంధీ ఆసుపత్రి ప్రాంగణంలో ఉద్రిక్తత చోటుచేసు కుంది. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్‌మల్లన్న మాట్లాడుతూ ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దని అన్నారు. న్యాయమైన డిమాండ్ ను సాధించే వరకు ఉద్యమం చేద్దామని పిలుపు నిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలులో జాప్యం చేస్తూ బీసీలను మోసం చేస్తున్నారని ఆవేదన చెందిన ఈశ్వర్ సాయి చారి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని బీసీ ఉద్యమానికి తన ప్రాణాన్నిబలి పెట్టడం దురదృష్టకరమన్నారు. బిసి రిజర్వేషన్ సాధన కోసంసాయి ఈశ్వర చారి చేసిన ప్రాణత్యాగం బిసి ఉద్యమానికి అంకిత మన్నారు.

ఈ సందర్భంగా జైబీసీ... జై జై బీసీ, బీసీల ఐక్యత వర్ధిల్లాలి, బీసీల ద్రోహులుల్లారా ఖబర్దార్ ఖబర్దార్ అంటూ గాంధీ ఆసుపత్రి నినాదాలతో మారి మోగిపోయింది. మూడు గంటల పాటు చేసిన ధర్నాలో పోలీసు జూలూమ్ నశించాలి, బీసీద్రోహుల్లారా ఖబర్దార్ ఖబర్దార్... మాకు సామాజిక న్యాయం జరిగేవరకూ పోరాడుతామని బిసినేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బిసి నాయకులు ఒట్టే జానయ్య, సుదగాని హరిశంకర్ గౌడ్, తెలంగాణ బీసీఐక్య వేదిక అధ్యక్షులు రామచంద్ర యాదవ్, ఆర్గనై జింగ్ సెక్రటరీ హరికృష్ణ చారీ, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పనగట్ల చక్రపాణి గౌడ్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నర్సింగ్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జోయాలుక్కాస్ లో ఈ నెల 21 వరకు బ్రిల్లియన్స్ డైమండ్ జ్యువెలరీ ప్రదర్శన

- ఏఎస్ రావునగర్ లో అట్టహాసంగా ప్రారంభం..



**ఏఎస్ రావునగర్, డిసెంబర్ 05 (తెలంగాణ దిశ) :**ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్ జోయాలుక్కాస్ ఏఎస్ రావునగర్ బ్రాంచిలో శుక్రవారం బ్రిల్లియన్స్ డైమండ్ జ్యువెలరీ షోను అట్టహాసంగా ప్రారంభించారు. అబ్బుర పరిచింది. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ ప్రదర్శన వజ్రాల ఆభరణాలలో హస్తకళ, చక్కదనం, ఆవిష్కరణల మరపురాని వేడుకకు ఈ షో వేదికగా నిలిచింది. ఈ ప్రదర్శనలో విలాసవంతమైన వివాహ సెట్ల నుండి ఆధునిక, దైనందిన మెరుపుల వరకు, కాలాతీత సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో మిళితం చేసే డిజైన్లు అందుబాటులో ఉంచారు. ప్రతి డిజైన్ ఒక ప్రత్యేకమైన సృష్టి, ఇది ప్రదర్శనలో పరిమిత సమయం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జోయాలుక్కాస్ మాట్లాడుతూ బ్రిల్లియన్స్ డైమండ్ జ్యువెలరీ షో అనేది వజ్రాల ఆభరణాల శాశ్వత ఆకర్షణ, డిజైన్ లో పరిపూర్ణత పట్ల మనకున్న మక్కువకు చిహ్నామని అన్నారు. ఈ ప్రయాణంలో ఏఎస్‌రావు నగర్ కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. పండుగ సీజన్ లో నిర్వహించే ఈ ప్రదర్శన, అందం, వ్యక్తిత్వం, నైపుణ్యాన్ని ఉత్తమంగా ప్రతిబింబించే డిజైన్లను కనుగొనడానికి వినియోగదారులకు ఒకప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రదర్శన కాలంలో రూ.1 లక్ష, అంతకంటే ఎక్కువ విలువైన వజ్రా భరణాలను కొనుగోలు చేసే వినియోగదారులు ప్రతి కొనుగోలుతో ఉచిత బంగారు నాణ్యం అందజేస్తామని తెలిపారు. ఇది షాపింగ్ అనుభవాన్ని మరింత ఉత్తేజ పరుస్తుందన్నారు. బ్రిల్లియన్స్ డైమండ్ జ్యువెలరీ షో డిసెంబర్ 21, ఏఎస్ రావు నగర్ లోని జోయాలుక్కాస్ షోరూమ్ లో ప్రత్యేకంగా జరుగుతుందన్నారు. సందర్శకులు ఇక్కడ అందమైన వజ్రాల ప్రపంచాన్ని తిలకించవచ్చునని అన్నారు.. ప్రతి ఆభరణం లగ్జరీ, శృంగారం, కలకాలం నిలిచిపోయే అందం యొక్క కథను చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రాంతి బిల్డర్స్ ప్రోప్రైటర్ పోలిశెట్టి రవి, ప్రముఖ వ్యాపారవేత్త మధు తదితరులు పాల్గొన్నారు.



## తలకొండపల్లి రిపోర్టర్ రాజేందర్ గుండెపోటుతో మృతి

- నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య



**రంగారెడ్డి, డిసెంబర్ 05, (తెలంగాణ దిశ) :**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెట్రో ఈవినింగ్ దినపత్రిక రిపోర్టర్ తకేలపల్లి రాజేందర్ (42) శుక్రవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. రాజేందర్ కు భార్య, ముగ్గురు చిన్న పిల్లలున్నారు. గత ఏడేండ్లుగా రిపోర్టర్ గా పనిచేస్తున్న రాజేందర్ కు శుక్రవారం తెల్లవారుజామున గుండెనొప్పి రావడంతో చికిత్స కోసం కల్వకుర్తిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, కో కన్వీనర్ పులిపలుపుల ఆనందం, రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యుజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెల సత్యనారాయణ తదితరులు రాజేందర్ స్వగ్రామం గట్టు ఇప్పలపల్లిలోని ఆయన ఇంటికి వెళ్ళి రాజేందర్ భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అనారోగ్య సమస్యలతో అనేకమంది జర్నలిస్టులు పిట్టల్లా రాలిపోతున్నారని, అయినా కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల జర్నలిస్టులకు వైద్యం అందక చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి కార్పొరేట్ ప్రైవేటు ఆసు పత్రిలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాజేందర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ కార్యదర్శి తిరుపతి, సహాయ కార్యదర్శి తూర్పు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ వైద్య సంస్థలన్నీ తప్పనిసరిగా సిఈఏ రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేసుకోవాలి





- డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఉమాగౌరీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05, (తెలంగాణ దిశ) :**జిల్లాలోని ప్రైవేట్ వైద్య సంస్థలన్నీ తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ అథారిటీ (సిఈఏ) రిజిస్ట్రేషన్, రెన్యువల్ పూర్తి చేసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ అథారిటీ (సిఈఏ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రైవేట్ వైద్య సంస్థల్లో సీఈఏ నిబంధనల అమలు, రిజిస్ట్రేషన్, రెన్యువల్ ప్రక్రియ, ఇటీవల నిర్వహించిన పరిశీలనల నివేదికలు, అనుసరణ చర్యలపై సమగ్రంగా చర్చించారు. రిజిస్ట్రేషన్ చేయని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. నిబంధనలపై సమగ్ర సూచనలు, సిఈఏ నిబంధనలు, రికార్డుల నిర్వహణ, పరిశీలన ప్రమాణాలు, పరికరాలు, మానవ వనరులు, రిజిస్ట్రేషన్‌కు అవసరమైన పత్రాలు వంటి అంశాలపై వైద్య సంస్థలకు ఇవ్వాల్సినసూచనలు కమిటీ ద్వారా నిర్ణయించారు.సమావేశంలో 24 రెన్యువలఅప్లికేషన్లను కమిటీ పరిశీలించి ఆమోదించి, తదుపరి ఆదేశాల కోసంజిల్లా కలెక్టర్ కు పంపించారు. ఈ సమావేశంలో పిసిపిఎన్‌డిటి, సరోగసి, మెడికల్ టర్మినేషన్ అఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటిపి) అంశాలపై సమగ్రంగా చర్చించడంతో పాటు తీసుకోవలసిన చర్యలకు గురించి కమిటీ సూచించింది. ఈసమావేశంలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఉమాగౌరి, మల్కాజిగిరి అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకట రమణ,కొంపల్లి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్,ఈ. రవికిరణ్ రెడ్డి, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ప్రతినిధిడా క్టర్‌వంశీ కృష్ణ, సీఈఏ పిసిపి ఎన్ డిటి ప్రోగ్రాం అధికారి డాక్టర్ గీత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ వసంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పును అమలు చేయాలి

- నగరంలో నాలుగు మూలల డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలి
- జవహర్ నగర్ డంపింగ్ యార్డు బాధితులను ఆదుకోవాలి
- పార్లమెంట్ లో ప్రస్తావించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్




**న్యూఢిల్లీ, డిసెంబర్ 05, (తెలంగాణ దిశ) :**నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పును అమలు చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. నగరంలో నాలుగు మూలల డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని, జవహర్ నగర్ డంపింగ్ యార్డు బాధితులను ఆదుకోవాలని ఆయన కోరారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యను శుక్రవారం ఎంపీ ఈటల రాజేందర్ పార్లమెంట్ లో ప్రస్తావించారు. 40 లక్షల ఓటర్లతో 70 లక్షల జనాభా కలిగిన మల్కాజిగిరి పార్లమెంట్ లోని జవహర్ నగర్ లో 40 ఏండ్ల కిందట డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశారని అన్నారు. అప్పుడు ఒకటి, రెండు చెత్త వాహనాలు మాత్రమే వచ్చి చెత్త వేసేవని, ప్రస్తుతం పది వేల టన్నుల చెత్తను ఒకే చోటవేస్తున్నారని వివరించారు. 30 కిలోమీటర్లు చుట్టూ అక్కడ నివసిస్తున్న లక్షల మంది ప్రజలు డంపింగ్ యార్డ్ నుండి వచ్చే దుర్వాసన, కీటకాల వల్ల చాలా మంది అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఒకే చోట ఇంత పెద్ద డంపింగ్ యార్డ్ ఉండవద్దని, 1.5 కోట్ల జనాభా ఉన్నా హైదరాబాద్ నగరంలో నాలుగు మూలల డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని 2017 నుండి చాలాసార్లు చెన్నైలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిందన్నారు. అయినా ఇప్పటి వరకు ఎటువంటి పరిష్కారం చూపలేదన్నారు. పర్యావరణ శాఖ మంత్రి ఈ సమస్యను వారి దృష్టిలో పెట్టుకొని ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును త్వరగా అమలు చేసి జవహర్ నగర్ తో పాటు చుట్టూ ప్రాంతాల ప్రజలను ఈ సమస్య నుండి దూరం చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.

## భగ్గుమన్న బంగ్లాదేశ్

ఢాకా : ఆగస్టులో బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల అంశం మంటలు రేపింది. భారీ ఉద్యమంతో అల్లకల్లోలం నెలకొంది. దీంతో ప్రజలు తిరుగుబాటుతో షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి దేశం వీడారు. తాజాగా మళ్లీ బంగ్లాదేశ్ మండుతోంది. బంగ్లాదేశ్‌లో మాజీ ప్రధాని షేక్ హసీనాపై ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ (ఐసీటీ) విధించిన మరణశిక్ష దేశవ్యాప్తంగా తీవ్ర రాజకీయ ప్రకంపనలు రేపింది. ఆమె మద్దతుదారులు వీధులపైకి వచ్చి నిరసనలు ప్రారంభిం చడంతో ఢాకా సహా పలు నగరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిరసనల్లో ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డా రు. పోలీసులు నిరసనకారులను చెదరగొట్టేందుకు సౌండ్ గ్రెనేడ్లు, టియర్ గ్యాస్ వినియోగించాల్సి వచ్చింది. ధన్మొండి 32 ప్రాంతంలో హసీనా తండ్రి ముజిబుర్ రెహమాన్ నివాసం సమీపంలో అల్లర్లు ఎక్కువయ్యాయన్న సమాచారం అధికారుల్యు ధ్రువీకరించారు హసీనా మద్దతుదారుల పార్టీ అవామీ లీగ్ ప్రభుత్వం కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా రెండు రోజుల బంద్ ప్రకటించింది.

## శివ సాయి నగర్ అధ్యక్షులుగా ఎంపల్లి పద్మారెడ్డి నాలుగవ సారి ఏకగ్రీవంగా ఎన్నిక





**కుషాయిగూడ, డిసెంబర్ 05, (తెలంగాణ దిశ) :**చర్లపల్లి డివిజన్ శివ సాయినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఎంపల్లి పద్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 3వ తేదీ బుధవారం నుంచి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై శుక్రవారంతో ముగిసింది. చివరి రోజైన శుక్రవారం వరకు దిగువ పేర్కొన బడిన వారు కాకుండా ఇతరులు ఎవరు నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో వారు పోటీ లేకుండా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కొండగళ్ల అశోక్ ఉపాధ్యక్షులుగా కాసుల సురేష్ గౌడ్, బత్తుల రాజిరెడ్డి, కోశాధికారిగా సరికొండ రమేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఎంపల్లి పద్మా రెడ్డి కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ పూర్తిస్థాయి సంక్షేమ సంఘం కమిటీనిప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముందు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సంక్షేమ సంఘం భవనంలో కాలనీ వాసులతో పాటుగా వాసవి శివ నగర్, నాగార్జున నగర్, ఇందిరానగర్, మధుర నగర్, శ్రీ సాయి కృష్ణ ఎన్ క్లేవ్ తదితర కాలనీల ప్రతినిధులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఏదీ.. సమాధానం..?

రవి అలియాస్ ఐబొమ్మ రవి అరెస్టు తర్వాత ఆయన చుట్టూ సోషల్ మీడియాలో విపరీతంగా చర్చ నడుస్తోందిపైరసీ, డాటా చోరీ, కాపీ రైట్ వంటి నేరాలకు రవి పాల్పడినట్టు పోలీసులు చెబుతుండగా, చిత్రంగా అదే సమయంలో ఆయనకు మద్దతుగా సోషల్ మీడియాలో పోస్టులు పెద్ద సంఖ్యలో వస్తున్నాయి నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి, అదీ సినిమా పైరసీ, డాటా చోరీ వంటి నేరాలకు పాల్పడ్డాడని చెబుతున్న ఇమంది రవికి మద్దతుగా నెటిజన్లు పోస్టులు పెట్టడం ఇప్పుడు పెద్దఎత్తున చర్చనీయాంశంగా మారింది.ముఖ్యంగా సోషల్ మీడియాలో " సపోర్టు రవి, వియ్ సపోర్టు రవి" అంటూ కామెంట్లు పెడుతున్నారు..ఐ బొమ్మ, బప్పం వెబ్‌సైట్ల నిర్వాహకుడు ఇమంది రవిని అరెస్టు చేసి ఆయన దగ్గర్నుంచి హార్డ్ డిస్కులు, కంప్యూటర్లు, ల్యాప్ టాప్ లు స్వాధీనం చేసుకుని విశ్లేషించగా.. కీలక విషయాలు తెలిశాయని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రకటించారు."రవి వద్ద 21వేల సినిమాలు, 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డాటా ఉంది" అని సజ్జనార్ చెప్పారునేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి అరెస్టు అయితే, ఇలా పాజిటివ్ కామెంట్లు రావడం, పోస్టులు పెట్టడంపై సోషల్ మీడియాలోనూ చర్చ నడుస్తోంది.సినిమా పైరసీని సమర్థించడం లేదని చెబుతూనే, సినిమా టికెట్ రేట్ల అంశాన్ని ప్రస్తావిస్తున్నారు నెటిజన్లు.సినిమా టికెట్ల రేట్లు ఎక్కువగా ఉంటున్నాయని, సినిమా విడుదలైన రెండు వారాలపాటు రేట్లు పెంచడం కారణంగా థియేటర్లకు వెళ్లి చూడటం భారంగా ఉంటోందని సోషల్ మీడియాలో పోస్టు పెడుతున్నారు యూజర్లు.ఇక థియేటర్ కు వెళ్లినప్పుడు అక్కడ పాప్ కార్న్ రేట్లు, కూల్ డ్రింక్స్ రేట్లు ఎక్కువగా ఉంటున్నాయనేది నెటిజన్ల నుంచి వస్తున్న వాదన.సినిమా టికెట్ రేట్లు అందుబాటులో ఉంటే, ప్రజలు పైరసీవైపు వెళ్లే పరిస్థితి ఉండదు కదా.. అని వాదిస్తున్నవారూ ఉన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ప్రభుత్వం నుంచి అనుమతి తెచ్చుకుని మొదటి రెండు వారాలపాటు టికెట్లు రేట్లు పెంచుకునేందుకు వీలుంటుంది. అలాగే పాప్‌కార్న్ రేట్ల విషయంలోనూ జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గిస్తూ 2023లోనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అయినప్పటికీ, పాప్‌కార్న్, బెవరేజస్ లూజ్ సేల్స్ పేరుతో రూ.150 నుంచి రూ.300 వరకు విక్రయిస్తున్నారని చెబుతున్నారు సినీ ప్రేక్షకులు.'రూ.30 ఉండే పాప్ కార్న్ రూ.700 వరకు అమ్ముతుంటే, సినిమాలు ఏ విధంగా చూసేది' అని ప్రభాకర్ చౌటి అనే వ్యక్తి ట్విటర్(ఎక్స్)లో ట్వీట్ చేశాడు.ఇదే విషయంపై సోమవారం మీడియా సమావేశంలో సినీ ప్రముఖులని ప్రశ్నించగా.. వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. ఈ విషయంపై వారు స్పందించకుండానే మీడియా సమావేశం నుంచి వెళ్లిపోయారు.అయితే, సినిమా టికెట్ల రేట్లు అందుబాటులో ఉండాలనేది మా అభిప్రాయం కూడా అని బీబీసీతో చెప్పారు నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు."సినిమా టికెట్ల రేట్లు తగ్గించడానికి మావంతుగా ఎఫ్‌డీసీ తరఫున ప్రయత్నిస్తాం. టికెట్ల రేట్ల విషయంలో అందరితో మాట్లాడి అభిప్రాయం తీసుకుంటాం. టికెట్ రేట్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని మేమూ కోరుకుంటున్నాం" అని చెప్పారు దిల్ రాజు.సినిమా టికెట్ రేట్లను చూపిస్తూ పైరసీ సినిమాలు చూస్తామని చెప్పడం ఏ మాత్రం సహేతుకంకాదని రాజు అన్నారు.మరోవైపు, రవికి మద్దతుగా మీమ్స్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు కొందరు యూజర్లు. శివాజీ సినిమాలో.. రజనీకాంత్ అరెస్టు అయ్యాక పోలీసులు కొడుతున్న సీన్‌ను స్పూఫ్ చేసి.. రవిని కొట్టలేమంటూ చెబుతున్నట్లుగా మీమ్స్ చేసి పెట్టారు కొందరు సోషల్ మీడియా యూజర్లు.మీమ్స్, సోషల్ మీడియాలో రవికి మద్దతుగా పోస్టులు పెట్టడాన్ని స్వయంగా హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ మీడియా సమావేశంలో ప్రస్తావించారు."అతను సినిమాలు పైరసీ చేసి ఉచితంగా మీకు చూపిస్తున్నారని అనుకుంటున్నారు. కానీ, వెబ్‌సైట్ల ద్వారా మీ వ్యక్తిగత డాటాను తీసుకోవడంతో సైబర్ క్రైమ్స్, ఏదో ఒక క్రైమ్‌కు గురయ్యే అవకాశం ఉంటుంది" అని చెప్పారు.సమాచారం అంతా డాటా వెబ్‌లో ఉంటుందని, సైబర్ నేరగాళ్లు డాటా వాడుకునే అవకాశం ఉందంటూ హెచ్చరించారు సజ్జనార్.రవి అరెస్టుపై సినీ ప్రముఖులు స్పందించారు. పైరసీ కారణంగా సినీ పరిశ్రమ ఎంతో నష్టపోతోందని చెప్పారు."నకిలీ విత్తనాలు, నకిలీ మందులు ఎలా హానికరమో, పైరసీ సినిమాలు అదే స్థాయిలో హానికరం. ఉచితంగా సినిమాలు చూస్తున్నామని జనం భావిస్తున్నారు. కానీ, దాని చాటున వ్యక్తిగత డాటాను వారు సేకరిస్తున్నారు. ఈ విషయం గుర్తించాలి" అని బీబీసీతో చెప్పారు నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు.ఐబొమ్మ రవి సినిమా పైరసీ కాపీలను వెబ్‌సైట్లలో పెడుతున్నాడనీ, వేరొకరి సొత్తును చోరీ చేస్తున్నాడనీ అన్నారాయన. ఈ విషయంలో అతనేమీ రాబిన్ హుడ్ కాదని అభిప్రాయపడ్డారు.తెలుగు చిత్ర పరిశ్రమ తరఫున తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ యాంటీ పైరసీ సెల్ నుంచి సినిమా పైరసీకి వ్యతిరేకంగా పోరాడుతున్నట్లుగా చెప్పారు నిర్మాత దిల్ రాజు."ప్రతి సినిమాకు ఎంతో కష్టం ఉంటుంది. దాన్ని ఇల్లీగల్‌గా చూడటం మానేసి మూడు వారాల తర్వాతనో, నాలుగు వారాల తర్వాతనో ఓటీటీలో కూడా చూడొచ్చు'' అని దిల్ రాజు చెప్పారు.లైట్‌మెన్ నుంచి థియేటర్ బయట వాచ్‌మెన్ వరకు ఎంతోమంది సినీ ఇండస్ట్రీ మీద ఆధారపడి జీవిస్తున్నారని నటుడు చిరంజీవి అన్నారు. అలాంటివారి శ్రమను దోచుకోవడం సరికాదని చెప్పారు.ఐబొమ్మ రవి అరెస్టు సినిమా సూపర్ హిట్ సీన్‌లా ఉందని దర్శకుడు రాజమౌళి అన్నారు. తనను పట్టుకోలేరని ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకులు పెట్టిన పోస్టును ప్రస్తావించారు.వారు సవాల్ చేస్తే, పోలీసులు చాలెంజింగ్‌గా తీసుకుని రవిని అరెస్టు చేశారని అన్నారు రాజమౌళి.''ఏదీ ఉచితంగా రాదు. సినిమాలు ఉచితంగా చూస్తున్నామని ప్రజలు అనుకుంటున్నారు. వెబ్‌సైట్ల నిర్వాహకులకు డబ్బును ప్రజలే ఇస్తున్నారు. పర్సనల్ డాటాను విక్రయించడం ద్వారా ఇస్తున్నారు. పేరు, ఫోన్ నంబరు, ఆధార్ నంబరు ఇవ్వడం ద్వారా వాటిని నేరగాళ్లకు అమ్ముకుంటున్నారు'' అని అన్నారు రాజమౌళి.సినిమా పరిశ్రమకంటే కూడా ప్రజలే ఎక్కువ నష్టపోతున్నారని రాజమౌళి అభిప్రాయపడ్డారు.రవిని అరెస్టు చేసిన పోలీసులు ఆయనపై బీఎన్ఎస్, ఐటీ, కాపీరైట్ చట్టాల కింద కేసులు నమోదు చేశారు.వీటి కింద నేరం రుజువైతే ఉల్లంఘన తీవ్రతనుబట్టి మూడేళ్ల నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానాలు పడే అవకాశం ఉంది.ఇమంది రవిపై ఐటీ యాక్టులోని 66సీ, 66ఇ కింద కేసులుపెట్టారు పోలీసులు. భారత న్యాయ సంహితలోని 318(4) ఆర్/డబ్ల్యూ3(5), కాపీ రైట్ యాక్టు 63, 65 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.మోసపూరితంగా వేరొకరి ఐడెంటిటీని దొంగిలించడం.. డిజిటల్ సిగ్నేచర్, పాస్‌వర్డ్, ఇతరత్రా ముఖ్యమైన ఐడీలు దొంగిలించారనే అభియోగాలపై ఐటీ యాక్టులోని 66సీ సెక్షన్ కింద కేసు పెడతారు. నేరం రుజువైతే మూడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.లక్ష వరకు జరిమానా పడే అవకాశం ఉంది.ఐటీ చట్టంలోని సెక్షన్ 66ఇ అనేది గోప్యతకు సంబంధించినది. ఎవరైనా వ్యక్తి అనుమతి లేకుండా వారి ప్రైవేటు ఫోటోలు తీసుకోవడం, వేరొకరికి పంపించడం ఈ సెక్షన్ కింద నేరంగా పరిగణిస్తారు.దీనికింద నేరం రుజువైతే మూడేళ్ల వరకు జైలు శిక్ష లేదా రూ.2లక్షల వరకు జరిమానా లేదా రెండూ కలిపి విధించే అవకాశం ఉంది.

# దేశంలో మోడీ, అమిత్ షా హింసాత్మక పాలన



**-తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్**

**హుజురాబాద్,తెలంగాణ దిశ :** దేశంలో గత ఆరు నెలల నుండి ఆపరేషన్ కగారు పేరు తో బిజెపి ప్రభుత్వం మోదీ అమీత్ షా లాంటి వ్యక్తులు అరాచక పాలన చేస్తూ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా విస్మరించి మావోయిస్టులను చంపడమే లక్ష్యంగా పెట్టుకొని పాలన కొనసాగిస్తున్నారు ఇది ముమ్మాటికి తప్పేనని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ విలేకరుల సమావేశంలో తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి మాట్లాడుతూ మా వోయిస్టు నేత హిడ్మా ది బుటకపు ఎన్కౌంటరే ఎందుకంటే ఒక కేంద్ర కమిటీ సభ్యుడికి తనతో అడివిలో రక్షణగా ఉండవలసిన వారు28 మంది మావోయిస్టులు విజయవాడ నగరంలో ఒక ఇంట్లో ఎలా దొరుకుతారు అని ప్రశ్నిస్తున్న హిడ్మా తో పాటు అందరు దొరికారు కానీ హిడ్మాను వారి భార్యను మరియు ఇంకో ముగ్గురిని మాత్రమే హింసించి చంపారు ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వమే చీకటి పాలన చేస్తుంటే ఎవరు కాపాడుతారని ఈ సందర్భంగా అడుగుతున్నాను గత మూడు రోజుల కిందట మావోయిస్టు నేత హిడ్మా ను ఎన్కౌంటర్ చేయడం చాలా దురదృష్టకరమని పీడిత ప్రజల కోసం గిరిజన,హరిజనుల కోసం వారికి కనీస కూడు, గుడ్డ,నీడ కావాలని గత 20 సంవత్సరాల నుండి పోరాటం చేస్తుంటే ఆ సమస్యను అమిత్ షా మోడీ లాంటివారు పరిష్కరించకుండా ఆ సమస్యపై పోరాడుతున్న వారిని చంపుతామంటే ఇదేమి పాలన అని అడుగుతున్నాం బిజెపి రాక్షస పాలన నుండి ప్రజలు విముక్తి పొందాలంటే మరో ఉద్యమం దేశంలో వస్తే తప్ప ఈ దేశాన్ని కాపాడుకోలేమని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు హిడ్మా ను కావాలనే పట్టుకొని హింసించి చంపారు,ఇది బిజెపి ప్రభుత్వానికి పీడిత ప్రజల కోసం పనిచేసిన వారిని కాపాడవలసిన బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఉందని వారు ఒకవైపు లొంగిపోవడానికి వచ్చినా కూడా వారిని చంపడం బిజెపి కిరాతక పాలనకు నిదర్శనమని ఇది దేశ ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో మోడీ, అమిత్ షా లాంటి నాయకులకు ప్రజలు బుద్ధి చెప్తారు,హిడ్మా ది బూటకపు ఎన్కౌంటర్ గా కోర్టులో సుమోటాగా తీసుకొని ఆయా పోలీసు అధికారుల పై కేసులు నమోదు చేయాలని మరియు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎన్కౌంటర్ చేస్తామని అమిత్ షా లాంటి వారు బహిరంగంగా ప్రకటించడంపై సుప్రీంకోర్టు, హైకోర్టులు సుమోటోగా తీసుకొని వీరిపై కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము.




సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్న

# ఓబి కంపెనీలు

**- సమాచారం అడిగితే నిర్లక్ష్యం చూపుతున్న మేనేజర్లు**

**- సమాచారం ఇప్పించడంలో సింగరేణి అధికారుల అలసత్వం**

**- సమాచార హక్కు చట్టంపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ**

**- ఆర్టిఐ కార్యకర్తలకు చుక్కలు చూపిస్తున్న సింగరేణి యాజమాన్యం...?**

**- సమాచార హక్కు చట్టం కమిషనర్ అక్షింతలు వేసిన మారని సింగరేణి అధికారులు తీరు**

**- త్వరలోనే కమిషనర్ను కలిసి ఫిర్యాదు చేయనున్న బాధితులు**

**భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ దిశ :**మణుగూరు ఏరియాలో సింగరేణి ఓబి కాంట్రాక్ట్ పనులను చేపట్టిన పలు ఓబీ కంపెనీలలో అధికారులు,మేనేజర్లు సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న ఆర్టిఐ కార్యకర్తలకు సుక్కలు చూపిస్తున్నారు. కంపెనీల చుట్టూ రోజుల తరబడి తిప్పించుకొని తీరా సమాచారం లేదంటూ సమాధానం దాటవేస్తున్నారు. ఇదేమని ప్రశ్నించిన వారిపై మా వద్ద సమాచారం లేదు. సింగరేణి అధికారులని అడుక్కోండి అంటూ రుబాబు ప్రదర్శిస్తున్నారు. ప్రజలకు పారదర్శక సేవనందించేందుకు ప్రభుత్వాలు సమాచార హక్కు చట్టాన్ని తీసుకొని వస్తే అందుకు విరుద్ధంగా ఏరియాలోని ఓబీ కంపెనీల మేనేజర్లు వ్యవహార శైలి భిన్నంగా ఉంది.

ఓబి కంపెనీల మేనేజర్ల ప్రవర్తన తో సమాచార హక్కు చట్టం దరఖాస్తు చేసిన వారికి నిర్లక్ష్యపు సమాధానాలు ఎదురవుతున్నాయి. దీంతో పలువురు దరఖాస్తుదారులు ఓబి కంపెనీల మేనేజర్లను నిలదీయగా మా వద్ద సంస్థ సమాచారం ఉండదని, సింగరేణి అధికారులకు మాకు సంబంధం లేదంటూ మేం కొత్తగా వచ్చాం, సమాచారం ఇవ్వ మంటూ చెప్పటంతో దరఖాస్తుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**సింగరేణి అధికారులది అదే దారి..:** ఓబీ కంపెనీల నుండి దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని ఏరియా జిఎం కార్యాలయం నుండి సంబంధిత అధికారికి వెళ్తుంది. అక్కడనుండి అధికారికంగా సంబంధిత సమాచార వివరాలు ఓబి కంపెనీలకు వెళ్తాయి. కానీ ఇక్కడ సింగరేణి సమాచార హక్కు చట్టం అంటేనే పట్టించుకోరనే పేరు ఉంది. జిఎం కార్యాలయంలో పనిచేసే ఓ ఉద్యోగి, ఏరియా వ్యవహారాలను సక్కబెట్టే మరో ఉద్యోగి సమాచార హక్కు చట్టం కార్యకర్తలకు చుక్కలు చూపిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కోరిన సమాచారాన్ని అందించకుండా వారు తయారు చేసిన సమాచారం అందించి చేతులు దులుపుకుంటున్నట్లు తెలుస్తుంది. ఓబి కంపెనీల నుండి వచ్చే ముడుపులు తమ అంతర్గత వ్యవహారాలు ఎక్కడ బయటకు పొక్కుతాయో అన్న భయంతో సమాచార హక్కు చట్టాన్ని, దరఖాస్తు దారాలను ఇబ్బందులు పెడుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. పలానా సమాచారం మీరు ఇవ్వవద్దంటూ ఇటు జిఎం కార్యాలయానికి, అక్కడి నుండి ఓబి కంపెనీలకు ఓ అధికారి ద్వారా ముందుగానే సమాచారం వెళ్తుంది అనేది కార్మిక వర్గాలలో చర్చసాగుతుంది. అధికారి తీరుతోనే వందలాది దరఖాస్తులు ఏరియా జిఎం కార్యాలయంలో పెండింగ్లో ఉన్నాయని, దరఖాస్తు చేసిన దరఖాస్తుకు మరో వైపు తగు సమాధానం కూడా రావడంలేదని ఆర్టిఐ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

దీంతో సింగరేణి అధికారులు, ఓబి కంపెనీల మేనేజర్ల వ్యవహార శైలితో విసిగిపోయిన ఆర్టిఐ కార్యకర్తలు త్వరలోనే రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ ను కలిసి వీరిపై ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సింగరేణి అధికారులు సమాచార హక్కు చట్టానికి కనీస గౌరవం ఇవ్వాలని, దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందించాలని. పెద్దపెద్ద అక్షరాలతో బోర్డులు రాసిన అధికారులు సింగరేణి సంస్థలో సమాచారం హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి తగు సమాచారం అందించాలని పలువురు ఆర్టిఐ కార్యకర్తలు కోరుతున్నారు.

గిరిజన సంక్షేమ శాఖలోని బ్యాక్ లాగ్ పోస్టులను

# గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలి



**అదనపు కలెక్టర్ విజయ లక్ష్మికి వినతి**

**గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి రాజేందర్**

**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ :** గిరిజన సంక్షేమ శాఖలోని బ్యాక్ లాగ్ పోస్టులను గిరిజనులకే కేటాయించి నిరుద్యోగ ఆదివాసీ బిడ్డలకు ఉద్యోగ అవకాశం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి కి గిరిజన సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న బ్యాక్ లాగ్ ఉద్యోగాలను గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేస్తున్నారు. వాటి కాల పరిమితి ఒక సంవత్సరం మాత్రమే కాని రిన్యూవల్ పేరుతో వాటిని యధావిధిగా ప్రభుత్వం కొనసాగిస్తున్నారని. దీనితో ఏజెన్సీ ప్రాంతం లోని ఆదివాసీ యువత ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో దాదాపు 3431 వివిధ ఉద్యోగాలు కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన కొనసాగిస్తున్నారు అని, ఇందులో 1600 రెగ్యులర్ ఉద్యోగాలు, వీటిలో అత్యధికంగా 1317 ఉపాధ్యాయ పోస్టులు ఉన్న రెగ్యులర్ గా నింపకుండా ప్రభుత్వం మోసం చేస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉండి సాంక్షన్ కానీ వాటిని వెంటనే సాంక్షన్ చేసి అన్నిటినీ రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఏజెన్సీ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి అని. అలాగే నాలుగేళ్లుగా ట్రైకార్ రుణాలు అందక ఆదివాసీ యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని,వెంటనే ట్రైకర్ రుణాలు మంజూరు చేయాలని, ఆదివాసీ యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే సీ ఎం ఎస్ టీ ఈ ఐ పథకం అమలు కావడం లేదాంటే , యువత పట్ల ప్రభుత్వాలకు ఏమి బాధ్యత వున్నట్టు అని ప్రశ్నిచారు. యువత పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడలన్నారు, వెంటనే ఈ డిమాండ్స్ ని నెరవేర్చక పోతే పెద్ద ఎత్తున పోరాటాలకు పూనుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు అసోదుల కుమార్,ఆదివాసీ విద్యార్థి నాయకులు మడకం నిర్మా, వారితోపాటు వ్యవసాయ కార్మిక సంఘం ఎస్ఎఫ్ఐ కెవిపిఎస్ నాయకులు ఆత్మూరి శ్రీకాంత్ కుమార్ రాజ్ కుమార్ బొడ్డు స్మరణ ఆత్మూరి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు

**-మంథని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డ్యాగల రమేష్**




**మంథని,తెలంగాణ దిశ :** సామాజికమాధ్య మాల్లో ఇరు వర్గాలను రెచ్చగొట్టే వి ధంగా అనుచితపోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని మంథని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డ్యాగల రమేష్ హెచ్చరించారు. ఎవరైనాసరే సామాజిక మాధ్య మాల్లో ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, రెండవర్గాలమధ్య విభేదాలు తలెత్తే విధంగా ఒక వ్యక్తిని,ఒక వ ర్గాన్ని రెచ్చగొట్టే విధంగా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని కించపరిచే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టరాదన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తులు,వ్యవస్థల ప్రతిష్ట కు భంగం కలిగించేలా, దురుద్దేశాలను ఆపాదిస్తూ,అసత్యాలను ప్రచారం చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా,అనుచిత,విద్వేషపూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగించుకోవాలే తప్పమతం, వర్గ, ప్రాంతీయ భావాలను రెచ్చ గొట్టే విధంగా పోస్టులు, వీడియోలు లేదావ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు అనివార్యమని మంథనిఎస్సై డ్యాగల రమేష్ స్పష్టం చేశారు. ఈవిషయాలను మం థని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

# రైతులకు అండగా సహకార సంఘాలు పనిచేస్తున్నాయి

**నిన్నటి వరకు 68,924.40 క్వింటాళ్లు వరి ధాన్యం కొనుగోలు చేశాం**

**ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి**

**వేములవాడ,తెలంగాణ దిశ :**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతుల పక్షపాతిగా పనిచేస్తున్నాయని ప్యాక్స్ చైర్మన్,కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతిరెడ్డి మాట్లాడారు.వేములవాడ పరిధిలోని ఖరీఫ్ వర్షాకాలం కు సంబం ధించిన వరి ధాన్యమును రైతులకు ఇబ్బందులు లేకుండా కొను గోలు చేసామని,10 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రారంభిం చమన్నారు.ఇప్పటివరకు 68,924.40క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ప్రభుత్వ సహకారంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తు న్నామని తెలిపారు. వేములవాడ పరిధిలో ని,వేములవాడ కొనుగోలు కేంద్రలో 13,741.20 క్వింటాళ్ల వరిధా న్యంధాన్యం, శాత్రా జుపల్లి 1806.80 క్వింటాళు వట్టెంల 960 5.60 క్వింటాళ్లు,బొల్లారం 2142.40 క్వింటాళు చెక్కపెల్లి 10,12 2.40క్వింటాళ్లు,హన్మాజీపేట 3148.80క్వింటాళ్లు,లింగంపల్లి 4538.80క్విం టాళ్లు,మల్లారం 10,474క్వింటాళు ,,మర్రిపల్లి 2868.40 క్వింటాళ్లు,నూకలమర్రి 10,476 క్వింటాల్ల వరి ధాన్యాన్ని నిన్నటి వరకు కొనుగోలు చేశామన్నారు.రైతుల పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటామని,సహకారం సంఘాలు రైతుల కోసమే పనిచేస్తాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ లక్ష్మీ కాంతారావు,లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అక్రమాలు

**పెద్దపల్లి,తెలంగాణ దిశ :** పెద్దపల్లి జిల్లా, కాల్వ శ్రీరాంపూర్ మండలం, ఇప్పలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో పలు అక్రమాలు జరుగుతున్నాయని, నిజమైన నిరుపేదలకుఇళ్లు దక్కడం లేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు ఉమ్మల్ల రాజేందర్ ఆరోపించారు. పెద్దపల్లిప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు అనర్హులకు మంజూరు చేశారని ఆరోపించారు. దీనిపై ఇందిరమ్మ కమిటీ సభ్యులను కోరగా, ఎమ్మెల్యే ఇళ్లు ఎంపిక చేశారని, గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఎంపీడీవోను అడగమంటున్నారని తెలిపారు. ఎంపీడీవోను అడిగితే మళ్లీ కమిటీ సభ్యులకే తెలుసని దాటవేస్తున్నారని రాజేందర్ పేర్కొన్నారు. నిరుపేదలను గుర్తించి ఇళ్లు ఇవ్వాల్సిన కమిటీ సభ్యులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికకు కమిటీ సభ్యులుగా ఉన్న జిల్లాల శ్రీనివాస్,అల్లంల రాజు, వద్లూరి రజిత, మెర్గవేనా వసంత, తోకల సురేష్, కమిటీ సభ్యులలోని వారికే కేటాయించుకున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. నిరుపేదలకు ఇళ్లు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ, ఆర్థికంగా,వ్యవసాయ భూమి ఉన్నవారికి ఎలా కేటాయిస్తుందని రాజేందర్ ప్రశ్నించారు. నిజమై న నిరుపేదలను గుర్తించి, ఇళ్లకు రీ సర్వే చేయించి అర్హులకు ఇండ్లు మంజూరు అయ్యేలా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే చర్యలు చేపట్టాలని కోరారు.

# మాదక ద్రవ్యాలు-న్యాయ ప్రక్రియపై అవగాహన

**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎస్పి పి. రమేష్ కుమార్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ కే. శ్రీకాంత్ హాజరై, విద్యార్థులు మరియు సిబ్బందికి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, నేర నియంత్రణ, న్యాయ ప్రక్రియపై అవగాహన కల్పించారు. డ్రగ్స్-రహిత సమాజ నిర్మాణం కోసం విద్యార్థులు, ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జె. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. రాజేష్, డాక్టర్ బి. శ్రీధర్ రావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఏ.వేణుగోపాల్, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# పత్తి రైతుపై కత్తి

రైతుభరోసా రాదు. రుణమాఫీ కాదు. యూరియా దొరకదు. గోనె సంచులకూ కొరత. ఇలా రైతన్నలను అడుగడుగునా అరిగోస పెడుతున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు. ఏ సాయం అందకపోయినా, సొంతంగా పెట్టుబడి సమకూర్చుకొని, ఆరుగాలం కష్టపడి పంట పండించి అమ్ముదామని మార్కెట్‌కు పోతే కొనే నాథుడే దొరకడు. దీని ఫలితంగా అన్నదాతలు, మరీ ముఖ్యంగా పత్తి రైతులు ఆగమాగం అయిపోతున్నారు. మద్దతు ధర అస్థిరంగా ఉండటం, ప్రకటించిన ధర కూడా ఇవ్వకపోవడం రైతులపాలిట శాపంగా మారుతున్నది. ఇటు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి, అటు కేంద్రప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరి, వెరసి చెంపదెబ్బ గోడదెబ్బ అన్నట్టుగా తయారైంది పత్తి రైతు పరిస్థితి. పత్తి కొనుగోలు విషయంలో రైతులకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అడుగడుగునా కొర్రీలు వేస్తున్నది. నిరుడు మద్దతు ధర క్వింటాలుకు రూ.7,521 కాగా రైతుకు దక్కింది రూ.5,500 మాత్రమే. అంటే రూ.2,000 కోత కింద పోయింది.

ఈ ఏడాది మద్దతు ధర రూ.8,100కు పెంచినట్టు చెప్తున్నప్పటికీ రైతు చేతికి వచ్చేది రూ.6,000 మాత్రమే. సీసీఐ స్వయంగా మద్దతు ధర పూర్తిగా చెల్లించనప్పుడు ప్రైవేటు వ్యాపారి మా త్రం ఎలా చెల్లిస్తాడని అనుకుంటాము. గతంలో పత్తి కొనుగోళ్లలో జరిగిన అవకతవకల నివారణకుసీసీఐ ప్రవేశపెట్టిన నిబంధనలపై జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ప్రతిఘటిస్తుండటంతో పత్తికొనుగోళ్లకు అడ్డంకులు ఏర్పడ్డాయి. టెండర్ల ప్రక్రియకు బ్రేకులు పడి పత్తి రైతు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డాడు. ప్రభుత్వాల నిర్లక్ష్యంతో విలవిలలాడుతున్న పత్తి రైతుకు యాప్ రూపంలో మరో గండం వచ్చిపడింది. కపాస్ కిసాన్ యాప్ ద్వారానే కొనుగోళ్లు జరుపుతామని సీసీఐ షరతు పెట్టింది. చాలామంది రైతుల వద్ద ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేవు. పైగా రాష్ట్రమంతటా, ముఖ్యంగా పత్తిరైతులు ఎక్కువగా ఉండే ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో సరైన మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో లేదు. దీంతో రిజిస్ట్రేషన్ నుంచి అమ్మకం దాకా సమస్యలు వెన్నాడాయి. యాప్ కనెక్ట్ కాకపోతే ప్రైవే టు వ్యాపారులే గతి అనే పరిస్థితి నెలకొన్నది. కాంటాలు కదలవు. మద్దతు ధర లభించదు. ఈలోగా వానలు, వరదలు ముంచెత్తడంతో పత్తిబేళ్లు తడిసి అసలుకే ఎసరు వస్తున్నది. ఇంకోవైపు ఎకరాకు సగటున 13 క్వింటాళ్లు కొంటామన్న సీసీఐ చివరి నిమిషంలో చెప్పాపెట్టకుండా ఎకరాకు 7 క్వింటాళ్లకు తగ్గించడంతో రైతుల నెత్తిన పిడుగుపడింది. గతిలేక ప్రైవేటుకు, అదీ అడ్డికి పావుశేరుకు అమ్ముకోక తప్పని పరిస్థితి తెచ్చిపెట్టారు. తేమ శాతం ఎక్కువగా ఉందనో, రంగు మారిందనో ఇష్టారాజ్యంగా ధర చెల్లిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో 22 శాతం తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చింది.

ఇప్పుడు 12 శాతం ఉంటేనే నాసిరకం అంటూ ధర తగ్గిస్తున్నారు. పంట దిగుబడి సమయంలో, మార్కెట్‌కు తరలించే సమయంలో వర్షాలు, తుఫానులు రావడం తెలిసిందే. తద్వారా తేమశాతం కొంచెం పెరగడమూ సహజమే. ఈ నేపథ్యంలో రైతు పట్ల కనీస సానుభూతితో వ్యవహరించాల్సిందిపోయి కొర్రీలతో చుక్కలు చూపించడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఇతర రాష్ట్రాల్లోనూ యాప్ కారణంగా పత్తి రైతులు యాతనలు పడ్డారు. పంజాబ్ రైతులైతే ఈ యాప్ తమకొద్దని తిరస్కరించారు.

దేశంలో పత్తి మార్కెట్ తీవ్రమైన కుదుపులు ఎదుర్కోవడం మరో సమస్య. అమెరికా టారిఫ్ యుద్ధం నేపథ్యంలో భారత రైతుల ప్రయోజనాలను ఎట్టిపరిస్థితుల్లో కాపాడి తీరుతానని బీరాలు పలికిన ప్రధాని నరేంద్ర మోదీ పత్తిపై దిగుమతి సుంకాన్ని 11 శాతం నుంచి సున్నా కు తగ్గించడం రైతుకు చివరి శరాఘాతమైంది. ఈ యూటర్న్ ఫలితంగా అమెరికా, బ్రెజిల్ నుంచి విదేశీ పత్తి వరదలా వచ్చిపడుతుంటే స్వదేశీ పత్తి ధర లేక వెలవెలబోతున్నది. తెల్లారి లేస్తే అధిష్ఠానం ముందు మోకరిల్లేందుకు ఢిల్లీకి చక్కర్లు కొట్టే సీఎం రేవంత్‌రెడ్డి పత్తి రైతుల సమస్యలపై బడేభాయ్‌ని ఒప్పించే ప్రయత్నమేదీ చేయడం లేదు.

ఇటు అధికారాన్ని నిలబెట్టుకునేందుకు తంటాలు పడుతూ, అటు ఢిల్లీకి మూటలు మోయడంలో బిజీగా గడుపుతున్న రాష్ట్ర సర్కారు పత్తి కొనుగోళ్ల సమస్యపై పూర్తి అలసత్వం చూపుతున్నది. సీసీఐ రెండుసార్లు టెండర్లు పెడితే మిల్లుల యాజమాన్యాలు ఎగ్గొట్టాయి. దాంతో విధిలేక మూడోసారి పిలవాల్సి వచ్చింది.

ఈలోగా పుణ్యకాలం గడిచిపోతూనే ఉన్నది. జిన్నింగ్ మిల్లులకు, సీసీఐకి మధ్య అనుసంధానంతో వ్యవహరించి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చేతులు ముడుచుకోవడంతో దేశమంతటా ఒప్పందాలు కుదిరినా ఇక్కడ మాత్రం ఆలస్యమైంది. వీటన్నిటి ఫలితంగా సిరులు తెస్తుందనుకున్న తెల్ల బంగారం ఉరులు పేనుతున్నది. ఆశలు కోల్పోయిన పత్తి రైతులు పిట్టల్లా రాలిపోతున్నారు. అన్నిరకాలుగా ఆశలు అడుగంటడంతో పత్తి రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సి వచ్చింది.

బీఆర్ఎస్ నేతలు రైతుల వెన్నంటే ఉంటూ, ధైర్యం చెప్పడమే కాకుండా వారి ఆందోళనలకు మద్దతిచ్చి వారితోపాటుగా ధర్నాల్లో పాల్గొని లాఠీ దెబ్బలు తింటున్నారు. సర్కార్‌ను అడుగడుగునా నిలదీస్తూ, కొనుగోళ్లు జరిపేలా కొరడా ఝుళిపిస్తున్నారు. ప్రైవేటు వ్యాపారుల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపే ప్రేమలో లేశమైనా రైతుల మీద చూపితే ఈ పరిస్థితి వచ్చేది కాదు.

# స్మశాన వాటికలో కనీస వసతుల కోసం బిజెపి నిరసన..!

**గోదావరిఖని,తెలంగాణ దిశ :**బిజేపి పార్టీ జనగామ మండల అధ్యక్షులు గుండబో యిన భూమయ్య ఆధ్వర్యంలో జనగామ స్మశాన వాటిక వద్ద ప్రజలకి అన్ని సౌకర్యాలుకల్పించాలని నిరసనకార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇటీవలి కాలంలో అంతిమ యాత్ర అనంతరం స్మశాన వాటిక వద్దదహన కార్యక్రమాలకు విచ్చేసిన ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు, కనీస వసతులు లేకపోవడంతో రామగుండం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గుర్తించి సమస్య పరిష్కారానికి బిజెపి జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య ముందడుగు వేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ స్మశాన వాటికలో నీటి సదుపాయం, లైటింగ్ వ్యవస్థ, స్నానపు గదులు, మంచినీటి సౌకర్యం మరియు రోడ్డు వసతులు వెంటనే కల్పించాలి అని కార్పొరేషన్ అధికారులను డిమాండ్ చేశారు. గతంలో రామగుండం కార్పొరేషన్‌లో ఒక రూపాయికి దహన కార్యక్రమాలు చేయబడేవి, అయితే ఇప్పుడు ఆ సేవను నిలిపివేయడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోందని ఆమె పేర్కొన్నారు.కూల్చివేతలే ఎజెండాగా పెట్టుకున్న రామగుండం ఎమ్మెల్యే ప్రజల ప్రాథమిక సమస్యలపై దృష్టి పెట్టి, ముఖ్యంగా స్మశాన వాటికలో అవసరమైన అన్ని వసతులు వెంటనే ఏర్పాటు చేయాలని సంధ్యారాణి కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముసుకుల భాస్కర్ రెడ్డి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ ఊరగొండ అపర్ణ,బోడకుంటి సుభాష్ మరియు నాయకులు పిడుగు కృష్ణ, గోగుల రవీందర్ రెడ్డి,సిలువేరి అంజి,కోడూరు రమేష్,మచ్చ విశ్వాస్,పాకాల నరసింహారెడ్డి, ఇరుగురాల శివకుమార్,ఈదునూరి చిరంజీవి,మామిడి వీరేశం, గంగరాజు,దండు పవన్ సాయి,జక్కుల పద్మ, జక్కుల ప్రవీణ్,ఏరుకొండ తిరుపతి,బియ్యాల మహేందర్,బంగారి సునీల్,మాడ ప్రభాకర్ రెడ్డి,ఇప్ప నరసింహులు,బుంగ మహేష్,అందే రాజకుమార్ చారి,రఘు, సురేష్, ఆర్ కుటి రమాకాంత్,తిరుపతి, పల్లికొండ సాగర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు పంపిణీ



**కాసిపేట,తెలంగాణ దిశ :**ఆదివాసి నాయక పోడు సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు జన్మదినాన్ని పురస్కరించుకొని కాసిపే ట మండలం లోని దేవాపూర్ గ్రామపం చాయతీ పరిధిలోగల పెద్దాపూర్, నాయకపుగూడ,పెద్దగూడ పాఠశాలలావిద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బర్త్ డెల పేరుతో యువత పార్టీలు, పబ్బులంటూ డబ్బులు వృధా ఖర్చులు చేసుకో వద్దని చెడు వ్యసనాలకు లోను కావద్దని మీ బంగారు భవిష్యత్తు కాపాడుకోవాలని, ప్రధానంగా విద్యపై దృష్టి పెట్టి ఉన్నత స్థానాల్లోకి ఎదగాలని ఈ సమాజంలో గౌరవంగా విలువలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్రం మహేష్, మంచిర్యాల జిల్లా కోలం సేవా సంఘం అధ్యక్షుడు కోడప భీమ్రావు, కొలాం సేవా సంఘం మండల నాయకుడు కుడుమెత విజయ్ కుమార్, ఆదివాసి నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ప్రధానోపాధ్యాయురాలు నవీన, నాయకపు గూడ పాఠశాల బోగె లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అసమర్థులకు పెద్ద పీట!

**కరీంనగర్,తెలంగాణ దిశ :**క్రికెట్.. ప్రపంచంలో ఎక్కువ ఆదరణ ఉన్న ఆట. ఇక ఇది మన ఆట కాకపోయిన మన దేశంలో క్రికెట్‌కు ఏ క్రీడకు లేనంత క్రేజ్ ఉంది. దీంతో తమ పిల్లలను క్రికెటర్‌ను చేయాలని తల్లిదండ్రులు.. క్రికెటర్ కావాలని పిల్లలు సాధన చేస్తున్నారు. అయితే సెలక్షన్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎలాంటి పరిస్థితులు ఉంటాయో తాజాగా బయటపడింది. టాలెంట్ ఉన్నవారిని పక్కన పెట్టి.. అసమర్థులకు అవకాశాలు కల్పిస్తున్నారు. తాజాగా కరీంనగర్ జిల్లాలో ఎస్.జీ.ఎప్ క్రీడల్లో అవకతవకలపై ఓ క్రీడాకారుడు డీఈవోకు రాసిన లేఖ ఇప్పుడు సంచలనంగా మారింది. సెలక్షన్‌లలో అవకతవకలు జరిగాయని పలువురు యువ క్రీడాకారులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాఉఈ అండర్ 14 క్రికెట్ సెలక్షన్స్ లో భాగంగా నవంబర్ 13న అండర్?14 జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. అయితే ఈ సెలక్షన్‌లో సంబంధం లేని వ్యక్తులు, క్రికెట్ నిపుణులు కానివారు సెలెక్టర్లుగా వ్యవహరించారని ఆరోపణలు వస్తున్నాయి.. ప్రభుత్వ పీఈటీలు పోటీలను పర్యవేక్షించాల్సి ఉండగా, వారు తమ స్నేహితులైన క్రికెట్ అకాడమీల నిర్వాహకులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారని ఆరోపణలున్నాయి.. దీంతో వారు తమ అకాడమీలో క్రికెట్ కోచింగ్ తీసుకుంటున్నవారినే ఎంపిక చేశారని ఓ విద్యార్థి డీఈవోకు లేఖ రాశాడు. తమకన్నా తక్కువ ప్రతిభ కనబర్చిన వారికీ అవకాశం కల్పించారని ఆవేదన వ్యక్తం చేశాడు. మొత్తం 20 మందితో కూడిన ఎస్ఏఎఫ్ స్క్వాడ్‌లో 9 మంది ఒకే అకాడమీకి చెందిన క్రీడాకారులను ఎంపిక చేయడం విద్యార్థి లేఖకు ఉదాహరణ. ‘మా అకాడమీకి వస్తేనే ఎంపిక చేస్తాం’ అని కొందరు నిర్వాహకులు తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేశారని కూడా ఆరోపణలు వచ్చాయి.అర్హులైన ఆటగాళ్లను పక్కనబెట్టి, స్నేహితులు, బంధువులకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల స్థానిక ప్రతిభాజ్యోతులు వెనుకబడిపోయారని క్రీడా వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విధమైన ఎంపికలు క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.పీఈటీల స్నేహితులు, సంబంధిత అకాడమీల నిర్వాహకులే సెలెక్టర్లుగా వ్యవహరించారని క్రీడాకారులు ఆరోపిస్తున్నారు. కొందరు సెలక్టర్లకు క్రికెట్ అంటే ఏమిటో కూడా తెలియదని పేర్కొంటున్నారు.కఠినంగా శ్రమించి శిక్షణ పొందినా, పరిచయం లేకపోతే అవకాశం ఇవ్వడం లేదని పలువురు క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై ప్రభుత్వ క్రీడాశాఖ అధికారుల విచారణ జరిపి పారదర్శకంగా పని చేయాలనే డిమాండ్ చేస్తున్నారు.పక్షపాత ధోరణి కరీంనగర్‌లో మాత్రమే కాక, ఇటీవలి సంవత్సరాల్లో ఇతర విభాగాల సెలక్షన్‌లలో కూడా ఇలాంటి పక్షపాతం ఆరోపణలు ముందుకు వస్తున్నాయి. రాష్ట్ర స్థాయి ఎంపికల్లో న్యాయబద్ధతను కాపాడటానికి కఠిన నియమాలు, స్వతంత్ర ప్యానెల్ అవసరమని క్రీడా సమాజం అభిప్రాయపడుతోంది. ప్రతిభ ఆధారంగా ఎంపిక జరిగితేనే గ్రామీణ యువత అంతర్జాతీయ స్థాయికి ఎదగగలరని క్రీడా విశ్లేషకులు చెబుతున్నారు. ఈ వివాదంపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని, ఎంపిక ప్రక్రియను రద్దు చేసి మళ్లీ పారదర్శకంగా నిర్వహించాలని క్రీడాకారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# కోతుల బెడద నివారించాలని ఎంపీడీవోకు వినతి



**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** కమాన్ పూర్ మండలం పెంచికలపేటలో కోతుల నివారణ చేయాలని కోరుతూ కమాన్ పూర్ ఎంపీడీవో సాదినేని ప్రియాంకకు మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు పల్లె నారాయణ వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సుమారు 100 కోతులకు పైగా బీభత్సం సృష్టిస్తున్నాయని సుమారు 30 మంది వరకు అవి కొరకడం జరిగిందని స్థానిక కమాన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు కూడా లేవని వినతి పత్రంలో పేర్కొన్నారు. అలాగే ఇండ్లలోని వస్తువులను చిందరవందల చేస్తున్నాయని కూరగాయల చెట్లను కొరికి పారేయడం జరుగుతోందని పేర్కొన్నారు. వెంటనే అటవీ శాఖ అధికారులచే కోతుల బెడద నివారించాలని కోరారు.

# పశు వైద్యశాలలో కానరాని వైద్యుడు

కాసిపేట :మండల కేంద్రంలోని దేవాపూర్ పశు వైద్యశాల పరిస్థితి విచిత్రంగా మారింది. ఆసుపత్రి ఉన్న ఉపయోగం లేకుండా పోయింది. గవర్నమెంట్ ఉద్యోగం పొంది వేలాది రూపాయల జీతం తీసుకుంటున్న డాక్టర్ అందుబాటులో లేక చుట్టుపక్కల గ్రామాల రైతుల పశువులు అనారోగ్యానికి గురువుతున్నాయని పోలవేణి పోశం పేర్కొన్నారు .వైద్య సేవలు నిలిచిపోయి పశువులకు చికిత్స చేయించడానికి ఆసుపత్రికి వచ్చిన రైతులు నిరాశతో వెనక్కి వెళ్ళిపోతున్నారన్నారు.ఆసుపత్రి ఎప్పుడు మూసి ఉంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డాక్టర్, కంపవుండర్ నియమించాలని పోలవేణి పోషన్న కోరారు.ఈ కారిక్రమంలో కలవేణి రమేష్, రామిళ్ల దిలీప్, ఉప్పులేటి ప్రవీణ్, కుమ్మరి శ్రీనివాస్, కసాడి అంజి తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## కోరుట్ల ఎస్ఐ చిరంజీవి పోలీస్ కళ బృందం చే అవగాహన సదస్సు



**కోరుట్ల,తెలంగాణ దిశ :**సైబర్ మోసగాళ్ల వలలో పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల ఎస్సై చిరంజీవి సూచించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని మోహన్ రావు పేట గ్రామంలో పోలీస్ కళాబృందం సభ్యులతో సైబర్ క్రైమ్,గంజాయి నిర్మూలన,మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సు లో ఎస్ఐ చిరంజీవి పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోందని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు. తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహ కారులు ఉంటాయని అన్నారు.

వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవ ద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేట ప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.గ్రామాల్లో అనుమాన స్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనం చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగా చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు, తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు, గ్రామస్థులు ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# తిరుచానూరు బ్రహ్మోత్సవాలలో ఆకట్టుకుంటున్న విద్యుత్ కాంతులు

తిరుపతి:తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో టిటిడి చేపట్టిన విద్యుత్ అంలకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తిరుచానూరు పరిసర ప్రాంతాలలో, తిరుపతిలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు భక్తులను మంత్ర ముగ్దులను చేస్తున్నాయి. శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల వైభవాన్ని కొత్త ఎత్తులకు తీసుకెళ్తున్నాయి. బ్రహ్మోత్సవాల రాత్రుల సమయాలలో పండుగ వాతావరణాన్ని మరిపిస్తున్నాయి.శ్రీపద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలలో చిన్న, పెద్ద, మధ్య తరహా అమ్మవారి, స్వామి ప్రతిమలు దాదాపు 112కు పైగా అద్భుతమైన ఇల్యూమినేషన్ పనులు చేపట్టారు.

ఈ సారి కొత్తగా తిరుచానూరు ఆస్థాన మండపం వద్ద అమ్మవారి ఆభరణాలు, ఆస్థాన మండపం ఎదురుగా అభిషేక లక్ష్మి 3 డి విద్యుత్ ప్రతిమలను, పుష్కరిణి దక్షిణం వైపున గజ వాహనం, పుష్కరిణి తూర్పు వైపు త్రిముఖం, ఫ్లైఓవర్ సమీపంలో గోపురం లక్ష్మి, తలుపుల మహా విష్ణు రూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.పుష్కరిణి చుట్టూ 8 అష్ట లక్ష్మి విద్యుత్ విగ్రహాలు, అన్నదానం సమీపంలో ధన లక్ష్మి, పూడి సమీపంలో రాధాకృష్ణ, మార్కెట్ యార్డ్ వద్ద గడప లక్ష్మి, అదేవిధంగా తిరుచానూరు పరిసర ప్రాంతాలలో మహా విష్ణు, గరుడ వాహనంపై స్వామి వారు, అమ్మవారు, కలశ లక్ష్మి, విష్ణువు, లక్ష్మి, అయోధ్య రాముడు, అష్ట లక్ష్మిలతో మహా విష్ణువు, విశ్వరూపం, అష్ట లక్ష్మిలు, లక్ష్మి, సరస్వతి, వినాయకుడు, దశ విగ్రహాలు, ఎల్.ఈ.డి తోరణాలు, ఎల్.ఈ.డితో డిజైన్ చేసిన ఆర్చ్ లను ఏర్పాటు చేశారు. పద్మ సరోవరం లోపలి భాగంలో నాలుగు వైపులా జలపాతం ప్రవాహం వస్తున్నట్లు విద్యుత్ కాంతులు అదనపు ఆకర్షణ. తిరుచానూరు పరిసరాలు రాత్రుల సమయాలలో రజతంలా మెరిసిపోతున్నాయి. బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక శోభను అందిస్తూ, భక్తుల హృదయాలను ఆకర్షిస్తున్నాయి. తిరుచానూరు అంతటా విద్యుత్ కాంతుల వెలుగులు భక్తులను మంత్ర ముగ్ధలను చేస్తున్నాయి.

# ప్రకటనలన్నీ.. పైపై మెరుగులే



డయాబెటిక్ ఫ్రెండ్లీ.. ఆర్గానిక్.. నేచురల్.. గ్లూటెన్-ఫ్రీ.. షుగర్ ఫ్రీ.. సూపర్ మార్కెట్లకు వెళ్లినప్పుడు ఇలాంటి లేబుల్స్‌తో ఎన్నోరకాల ప్రకటనలన్నీ.. పైపై మెరుగులేఆహార పదార్థాలు చూస్తుంటారు. ఆరోగ్యంపై శ్రద్ధతో చాలామంది వాటిని కొనుగోలు చేస్తుంటారు. అయితే, అవి 'పేరుకు మాత్రమే ఆరోగ్యకరమైనవి' అని వైద్య నిపుణులు అంటున్నారు. వీటిలో చాలా ఉత్పత్తులు ఆరోగ్యానికి ముప్పు కలిగించే పదార్థాలతో నిండి ఉంటాయని హెచ్చరిస్తున్నారు. అది కేవలం మార్కెటింగ్ వ్యూహం మాత్రమేననీ, ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేవని చెబుతున్నారు.

**ఫ్లేవర్డ్ యోగర్ట్:** పేగుల ఆరోగ్యానికి యోగర్ట్ చాలా మంచిది. రెగ్యులర్‌గా పెరుగు, యోగర్ట్ తీసుకుంటే.. కొలొరెక్టల్ క్యాన్సర్ నుంచి రక్షణ పొందొచ్చని ఇటీవలి పరిశోధనలు కూడా కనుగొన్నాయి. కానీ, ఇక్కడే ఓ ట్విస్ట్ ఉంది. నిపుణులు చెప్పేది ప్లెయిన్ యోగర్ట్ గురించి. మరి సూపర్ మార్కెట్లలో మాత్రం వివిధ ఫ్లేవర్లలో యోగర్ట్ అమ్ముతుంటారు. సాదాసీదా యోగర్ట్‌కు చక్కెరలు, కృత్రిమ రుచులను జోడించి.. ఫ్లేవర్డ్ యోగర్ట్‌ను తయారుచేస్తారు. ఇది ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు.

**ప్యాకేజింగ్ జ్యూస్ :** పండ్ల రసాల విషయంలో చాలామంది చేసే సాధారణ తప్పు.. ప్యాక్ చేసిన పండ్ల రసాలను తీసుకోవడం. చాలా పానీయాలు నిజమైన పండ్లతోనే తయారైనట్లు ప్రకటనలు గుప్పిస్తుంటాయి. అయినా.. అవి ఆరోగ్యకరమైనవని కాదు. ఈ రసాల్లో ఫైబర్ ఏమాత్రం ఉండదు. అధిక మొత్తంలో చక్కెరలు, రసాయనాలు కలిపి ఉంటాయి. నిజంగా పండు రుచిని ఆస్వాదించాలంటే, దాని ప్రయోజనాలను పొందాలనుకుంటే.. ఈ ట్రెట్రా ప్యాక్స్‌ను వదిలివేసి నిజమైన పండ్లను తినండి. అప్పుడే, చక్కెర లేకుండా పూర్తిస్థాయి ఫైబర్‌ను పొందవచ్చు.

**షుగర్ ఫ్రీ బిస్కెట్స్:** ఇవైతే గోరు చుట్టుపై రోకలిపోటు లాంటివే! అప్పటికే అనారోగ్యంతో బాధపడుతున్న వారిని మరింత ఇబ్బంది పెట్టేవే! నిజానికి డయాబెటిక్ ఫ్రెండ్లీ, షుగర్ ఫ్రీ బిస్కెట్స్ అంటూ ప్రచారం చేసే చాలా ఉత్పత్తుల్లో నిజంగానే చెక్కర ఉండదు. కానీ, ఆరోగ్యానికి మరింత హాని కలిగించే ఆర్టిఫిషియల్ స్వీటెనర్లు, పేగులను చికాకు పెట్టే పదార్థాలు అధిక మోతాదులో ఉంటాయి. అవి రక్తంలో చక్కెర స్థాయిలను, పేగుల్లోని మంచి బ్యాక్టీరియాను గందరగోళానికి గురిచేస్తాయి.

# ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినికి ఘనంగా సన్మానం



గోదావరిఖని:గుజరాత్ రాష్ట్రంలోని అహమదాబాద్ లో నిర్వహించే ఏడు (07) రోజుల నేషనల్ ఇంటిగ్రీషన్ క్యాంప్ (జాతీయ సమైక్యత శిబిరం) కు ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి. కాం. (సిఏ) తృతీయ సంవత్సరం చదువుతున్న ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్ దుర్గం మహేశ్వరి కోసం కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జై కిషన్ ఓఝా గారు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ కళాశాల విద్యా జాయింట్ డైరెక్టర్ (మల్టీ జోన్) కెప్టెన్ మరియు ఆచార్య డి. ఎస్. ఆర్. రాజేంద్ర సింగ్అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బంది ని మరియు ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. అధ్యాపకులు అనునిత్యం విద్యార్థులకు మార్గదర్శనం చేస్తూ అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూ ముందుకు నడిపించి ప్రయోజకులైన భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలని సూచించారు. విద్యార్థులకు తరగతి గదిలో చదువుతో పాటు మైదానంలో ఆటలు, వేదికలపై సాంస్కృతిక కార్యక్రమాలు, సమాజంలో సామాజిక సేవాకార్యక్రమాలలో పాల్గొని మానసిక వికాసాన్ని, ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. వీటికి తోడు ఎన్. ఎస్.ఎస్ మరియు ఎన్. సీ. సీలో చేరి సర్వతోముఖా భివృద్ధి సాధించాలని అభిలషించారు. ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్లు మరియు ఎన్. సీ. సీ క్యాడెట్స్ స్పెషల్ క్యాంప్, నేషనల్ ఇంటిగ్రీషన్ క్యాంప్, ప్రీ ఆర్. డీ.సీ క్యాంప్ మరియు రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొనే సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగం సంపాదించాలని సూసించారు. ఈ సంవత్సరం శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ని ఎన్. ఎస్. ఎస్ వింగ్ నుండి గుజరాత్ రాష్ట్రంలోని అహమాదాబాద్ లో నిర్వహించే ఏడు రోజుల ఎన్. ఐ.సీకి ఎన్నికైన ఇద్దరు వాలంటీర్లలో దుర్గం మహేశ్వరి ఒకరవడం ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదువుకునే విద్యార్థులకు కలిగే అరుదైన గౌరవం (ప్రత్యేక అవకాశం) గా భావించాలని ప్రిన్సిపల్ ఆచార్య జై కిషన్ ఓఝా అన్నారు. వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఏ సాంబశివ రావు మాట్లాడుతూ - రెండు స్పెషల్ క్యాంపులు మరియు అన్ని రకాల ఎన్. ఎస్. ఎస్ యాక్టివిటీస్ లో పాల్గొని నిజాయితీ, నిబద్ధత, అంకితభావం, సేవా తత్పరతను చాటుకున్న దుర్గం మహేశ్వరి కిఎన్.ఐ.సీ లో పాల్గొనే సువర్ణ అవకాశం కల్పించిన శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఈ. మనోహర్ ప్రిన్సిపల్ ఆచార్య జై కిషన్ ఓఝా, తోటి ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఏం. నరేష్ మరియు డా. డి. కిరణ్మయి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా దుర్గం మహేశ్వరి మాట్లాడుతూ - ఎన్.ఎస్. ఎస్ వలన నాలో ధైర్యం- స్థైర్యం సాహసం, మానసిక సామర్థ్యం పెరిగిందని, క్రమశిక్షణ అలవడిందని అన్నది. ఎన్. ఎస్. ఎస్ లో చేరడం వలన నాకు ఈ రోజు ఈ అరుదైన గుర్తింపు లభించిందని మాట్లాడింది. ఇందుకోసం నన్ను సన్మానించి ఆశీర్వదించిన జాయింట్ డైరెక్టర్ ఆచార్య డీ. ఎస్. ఆర్ రాజేంద్ర సింగ్ , ప్రిన్సిపల్ కి, ఎన్నిక చేసిన విశ్వవిద్యాల యం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాఈ. మనోహర్ కి, నన్ను ప్రోత్సహిస్తున్న మాప్రోగ్రాం ఓఫీసర్లకు, తోటి వాలంటీర్లకు ధన్యవాదాలు తెలియ జేసింది. తదనంతరం జాయింట్ డైరెక్టర్ కెప్టెన్ మరియు ప్రొఫెసర్ డి ఎస్ ఆర్ రాజేంద్ర సింగ్ దుర్గం మహేశ్వరి చేతుల మీదుగా కమ్యూనల్ హార్మోనీ వీక్ పోస్టర్ ను ఆవిష్కరిపజేశారు. ఎన్. ఐ. సి కి సెలెక్ట్ అయినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందన పూర్వకంగా ఒక మొక్కను అందించి, శాల్వాతో ఘనంగా సన్మానించారు.

# ఇక డిజిటల్ వాట్సప్ సేవలు




హైదరాబాద్, : తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు సేవలను మరింత సులభంగా అందించేందుకు ఒక విప్లవాత్మక చర్యగా మీ సేవా సర్వీసులను వాట్సాప్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రవేశపెట్టింది. ఐటీ ,పరిశ్రమల మంత్రి డి. శ్రీధర్ బాబు లాంఛనంగా ఈ సౌకర్యాన్ని ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చాలా సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తోంది. ఫిర్యాదులు, దరఖాస్తులు వాట్సాప్ ద్వారా చేసుకునే అవకాశం కల్పించింది. ప్రభుత్వ సేవలు చాలా వరకు వాటా?సప్‌లో అందుతున్నాయి. తిరుమల సేవల కూడా వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చాయి. ఇక ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో 'మీ సేవ' సేవలను ఆధునికరించడంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పౌరులు మీ సేవ సెంటర్లకు పదేపదే వెళ్లకుండానే వాట్సాప్ ద్వారా దరఖాస్తుల స్థితి, సర్టిఫికేట్లను నేరుగా చెక్ చేసుకోవచ్చు. దరఖాస్తు ఆమోదం పొందిన వెంటనే సర్టిఫికేట్ లింక్ వాట్సాప్‌లో వస్తుంది. పౌరులు ఆ లింక్ ద్వారా డాక్యుమెంట్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ప్రింట్ చేసుకోవచ్చు. ఈ విధానం ద్వారా మీ సేవ సెంటర్లపై ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందించడం వల్ల ప్రజలకు సమయం, ప్రయాణ వ్యయం ఆదా అవుతాయి. అదనంగా ఆధికారులకు కూడా పని సులభం అవుతుంది. దరఖాస్తు స్థితి రియల్‌టైమ్‌లో కనబడటంతో అవినీతి అవకాశాలు తగ్గిపోతాయని భావిస్తున్నారు. ఇది రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు కొత్త ప్రమాణంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఈ సౌకర్యాన్ని తెలంగాణ ఐటీ, సేవలు శాఖ రూపొందించింది. సేవలు మొబైల్ ఆధారితంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇప్పటికే 'టీ?హబ్', 'టీ?వర్క్స్', 'టీ?వాలెట్' వంటి పథకాలను విజయవంతంగా నడుపుతోంది. వాట్సాప్ మీ సేవ అందించడంతో ప్రజల చేతుల్లో ప్రభుత్వం అనే నినాదం మరో అడుగు ముందుకేసినట్లవుతోంది. సాంకేతికతను పాలనలో వినియోగించడం తెలంగాణ ప్రభుత్వానికి కొత్త విషయం కాదు. అయితే వాట్సాప్ వేదికగా ప్రభుత్వ సర్టిఫికెట్ల డెలివరీ ప్రారంభం కావడం దేశవ్యాప్తంగా అందరికీ ఆదర్శంగా మారే అవకాశం ఉంది. మెటా , మీసేవా సంయుక్త భాగస్వామ్యంతో అమలులోకి వచ్చిన ఈ కొత్త వ్యవస్థ, 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన 580కి పైగా సేవలను సాధారణ చాట్ ఇంటర్‌ఫేస్ ద్వారా అందుబాటులోకి తెచ్చింది. వాట్సాప్‌లో మీసేవా సేవలు ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల చేతిలోకి తీసుకువస్తున్నామని శ్రీధర్ బాబుతెలిపారు. ప్రభుత్వం టెక్నాలజీ ద్వారా సమయాన్ని ఆదా చేసి, పారదర్శకతను పెంచుతుందన్నారు. ఈ సర్వీస్ త్వరలో తెలుగు, ఉర్దూ భాషల్లో అందుబాటులోకి వస్తుందని, వాయిస్ కమాండ్ ఫీచర్‌తో కూడా ప్రజలు సేవలు పొందవచ్చన్నారు. మీసేవా వాట్సాప్ సర్వీసులు అధునాతన కన్వర్సేషనల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డ్రివెన్ ప్లాట్‌ఫారమ్‌పై ఆధారపడి ఉన్నాయి. ప్రజలు ఒక్క వాట్సాప్ నంబర్‌కు మెసేజ్ పంపితే హాల్ టికెట్లు, వెదర్ ఇన్ఫర్మేషన్, ప్రభుత్వ అలర్ట్‌లు, బస్ టికెట్ బుకింగ్‌లు వంటి సేవలు చాట్ ద్వారానే పొందవచ్చు. మొత్తం 38 ప్రభుత్వ విభాగాలు రెవెన్యూ, రోడ్ ట్రాన్స్‌పోర్ట్, ఎడ్యుకేషన్ మొదలైనవి నుంచి 580కి పైగా సేవలు ఇప్పుడు ఈ ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేక వాట్సాప్ బిజినెస్ అకౌంట్ నెంబర్‌ను త్వరలో ప్రకటిస్తారు. ఆ నెంబర్‌కు మెసేజ్ పంపితే ఏఐ చాట్‌బాట్ సేవల లిస్ట్ చూపిస్తుంది. సర్వీస్ కోసం కమాండ్ టైప్ చేసి, అవసరమైతే డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సర్వీస్ పూర్తయిన తర్వాత డిజిటల్ సర్టిఫికెట్ లేదా కన్ఫర్మేషన్ మెసేజ్ వస్తుంది. హాల్ టికెట్లు, వెదర్ అప్‌డేట్‌లు, ప్రభుత్వ అలర్ట్‌లు, బస్ టికెట్ బుకింగ్‌లు మొదలైనవి త్వరలో అందుబాటులోకి వస్తాయి. మీసేవా సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేదు. స సంవత్సరానికి 1.5 కోట్ల ట్రాన్సాక్షన్లు జరిగే మీసేవా వ్యవస్థకు ఇది భారీ ఊరటగా చెప్పుకోవచ్చు. టెక్నాలజీ ఫలాలను రాష్ట్రంలోని మారుమూల ప్రాంతంలో ఉన్న చివరి వ్యక్తి వరకూ చేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని మంత్రి అన్నారు. దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన ఏఐ ఆధారిత తెలంగాణ డిజిటల్ ఎక్స్ ఛేంజ్, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, తెలంగాణ ఇన్నోవేషన్ హబ్ తో 'డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్'లో తెలంగాణ ఒక బెంచ్ మార్కెట్ ను సెట్ చేస్తోందని మంత్రి అన్నారు.మెటా, తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ప్లాట్‌ఫారమ్‌ను అభివృద్ధి చేశాయి. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను సులభంగా అందించడం ద్వారా మేము డిజిటల్ ఇంక్లూజన్‌కు కృషి చేస్తున్నాం. తెలంగాణలో 10 కోట్లకు పైగా వాట్సాప్ యూజర్లు ఉన్నారు, వారందరూ ఇప్పుడు మీసేవా ప్రయోజనం పొందవచ్చు . ఈ సౌకర్యం త్వరలో పూర్తిగా అందుబాటులోకి వస్తుంది.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి మహేష్

నందవరం: మండలం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందవరం కు చెందిన విద్యార్థి బి.మహేష్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగినదది.పులివెందుల లో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు బి. మహేష్ ఎంపిక అయినందుకు ప్రధానోపాధ్యాయులు రామకృష్ణరాజు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు ఉమాపతి, అబ్దుల్ లతీఫ్, సూరజ్ మరియు ఎంపికైన విద్యార్థి అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బసవరాజు ,ఎల్లప్ప, శేఖరప్ప,, నరసన్న హనుమంతరావు ప్రమీల , ఉమాదేవి, మద్దయ్య,రాఘవేంద్ర, రాజశేఖర్, నరసన్న, కోటేశ్వర చారి, కె. విజయలక్ష్మి, ధర్మన్న, రామకృష్ణ, వి.పరిమళ, రాజేష్ ,సుందర్ సి. సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్‌లో మరో నలుగురిని అరెస్ట్ చేసిన ఎన్ఐఎ

న్యూఢిల్లీ: ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లతో సంబంధం ఉన్న మరో నలుగురు నిందితులను ఎన్ఐఎ పట్టుకుంది. శ్రీనగర్‌లో వీరిని అరెస్ట్ చేసింది. దీంతో ఈ దాడితో సంబంధం ఉన్న మొత్తం అరెస్టులు 6కి పెరిగాయి. నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట దగ్గర జరిగిన పేలుడు ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ ముమ్మరంగా దర్యాప్తు సాగిస్తోన్న సంగతి తెలిసిందే. జిల్లా సెషన్స్ జడ్జి, పాటియాలా హౌస్ కోర్టు జారీ చేసిన ఆర్డర్ల మేరకు నలుగురు నిందితులను జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారిని జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామాకు చెందిన డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనై, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌కు చెందిన డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోకు చెందిన డాక్టర్ షాహీన్ సయీద్ ఇంకా, జమ్మూ కాశ్మీర్‌లోని షోపియన్‌కు చెందిన ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగేగా గుర్తించారు. వీరందరూ ఢిల్లీ బ్లాస్ట్ లో ముఖ్యమైన పాత్ర పోషించారని దర్యాప్తు ఏజెన్సీ చెబుతోంది. టీవల ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను ఎన్ఐఏ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. పేలుడుకు ఉపయోగించిన కారు ఎవరి పేరున రిజిస్టర్ అయిందో అతనైన(అమీర్ రషీద్ అలీ)ని, దాడిలో పాల్గొన్న ఉగ్రవాదికి సాంకేతిక సహాయం అందించిన డానిష్ అలియాస్ జాసిర్ బిలాల్ వాని లను ఔఎం అదుపులోకి తీసుకుంది. ఈ కేసులో పూర్తి కుట్రను వెలికితీసే ప్రయత్నాలలో భాగంగా వీరిద్దరినీ ఇంటరాగేట్ చేస్తోంది.

కాగా, ఈ పేలుడు ఘటన జరిగిన వెంటనే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దీనిపై దర్యాప్తును ఎన్ఐఏ కి అప్పగించింది. దాడికి కారణమైన గ్రూపులోని ప్రతి సభ్యుడిని గుర్తించి అరెస్టు చేయడానికి ఏజెన్సీ వివిధ రాష్ట్ర పోలీసు దళాలతో కలిసి పనిచేస్తోంది. నవంబర్ 10న ఢిల్లీలోని నేతాజీ సుభాష్ మార్గ్‌లో ముష్కరమూకలు జరిపిన పేలుడులో 15 మంది మరణించారు.

# బై ఎలక్షన్స్ కు రెడీ..



హైదరాబాద్, : సుప్రీంకోర్టు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ మీద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన తర్వాత.. ఆసక్తికరమైన చర్చ మొదలైంది.తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై వేటు పడటం ఖాయంగా కనిపిస్తోంది. ఎమ్మెల్యేల మీద వేటుపడితే తెలంగాణ రాష్ట్రంలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయి.ఇటీవల పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బిజెపి ఎమ్మెల్యే అక్కడి అధికార పార్టీలో చేరారు. అతడి వ్యవహారం ఏకంగా సుప్రీంకోర్టు దాకా వెళ్ళింది. సుప్రీంకోర్టు కీలకమైన తీర్పు ఇచ్చింది. అతడి శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఒక రకంగా గులాబీ పార్టీకి అనుకూలంగా మారింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల మీద గులాబీ పార్టీ పదేపదే సుప్రీంకోర్టు మెట్లు ఎక్కింది . దీంతో సోమవారం సుప్రీంకోర్టు ధర్మాసనం కీలకమైన తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ప్రకారం వారం రోజుల్లో గా తెలంగాణ స్పీకర్ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల వ్యవహారం మీద ఒక నిర్ణయం తీసుకోవా ల్సి ఉంటుంది.సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా స్పీకర్ ఎమ్మెల్యేల మీద వేటు వేస్తే.. ఆస్థానాలలో ఉప ఎన్నికలు వస్తాయి. ఉప ఎన్నికల్లో కచ్చితంగా ఆ ఎమ్మెల్యేలకు అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇచ్చుకోవాల్సి ఉంటుంది. ఇచ్చుకోవడం మాత్రమే కాదు వారిని గెలిపించుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచిన జోరు మీద ఉన్న అధికార పార్టీ.. ఈ స్థానాలలో ఎలాంటి అస్త్రాలను ప్రయోగిస్తుంది? అనేది ఆసక్తికరంగా మారింది.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రతిపక్ష గులాబీ పార్టీ మొదట్లో జోరు చూపించింది.. ఆ తర్వాత రేవంత్ రెడ్డి ఎంట్రీ ఇవ్వడంతో ఒక్కసారిగా వెనక్కి తగ్గింది. ఆ తర్వాత పరిస్థితి మొత్తం మారిపోయింది. ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే రేవంత్ రెడ్డి ఈసారి కూడా గులాబీ పార్టీ గతంలో చేసిన తప్పులను తెరపైకి తీసుకొచ్చే అవకాశం ఉంది. 2014 నుంచి మొదలుపెడితే 2023 వరకు గులాబీ పార్టీ అనేక పర్యాయాలుగా ఫిరాయింపులను ప్రోత్సహించింది. టిడిపి నుంచి మొదలుపెడితే వామపక్షాల వరకు ఏ పార్టీని కూడా వదిలిపెట్టలేదు. ఒక రకంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షం అనేది ఉండకుండా కేసీఆర్ చూసుకున్నారు. అయితే ఇదే విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రజల్లోకి తీసుకెళ్తారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పది నియోజకవర్గాలలో ఉప ఎన్నికలు రావాలని గులాబీ పార్టీ కోరుకుంటుంటే.. అధికార కాంగ్రెస్ కూడా అలానే భావిస్తోంది. ఒకవేళ ఈ స్థానాలలో గనక కాంగ్రెస్ పార్టీ గెలిస్తే అప్పుడు పరిస్థితి వేరే విధంగా ఉంటుంది.ఇప్పటికే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓడిపోయి గులాబీ పార్టీ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నది. ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి కాస్త అడ్వాంటేజ్ ఉంటుంది. అలాంటప్పుడు ఈ ఉప ఎన్నికల్లో అయ్యే ఖర్చు గులాబీ పార్టీ భరిస్తుందా? జూబ్లీహిల్స్ మాదిరిగా పరిస్థితి ఎదురైతే ఏం చేస్తుంది? ఇప్పుడు ఈ ప్రశ్నలకే సమాధానం లభించాల్సి ఉంది.

**రాజీనామా చేయించే యోచనలో సీఎం:** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే బీఆర్ఎస్ నేతలు త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుంది అని వ్యాఖ్యలు చేశారు. మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని బెదిరింపులకు దిగారు. దీంతో అలర్ట్ అయిన రేవంత్‌రెడ్డి.. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఫిరాయింపులకు తెరతీశారు. దీంతో దానం నాగేందర్, కడియం శ్రీహరితో మొదలైన ఫిరాయింపులు పది మంది వరకు జరిగింది. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు పలువురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తర్వాత సుప్రీం కోర్టు తలుపు తట్టారు. విచారణ జరిపి త్వరగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు మూడు నెలల గడువు ఇచ్చింది. కానీ ఇప్పటికీ విచారణ కాకపోవడంతో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీంతో సుప్రీం కోర్టు స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపు అంశం మళ్లీ వేడెక్కింది. 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. వారిలో కొంతమందికి మాత్రమే రాజీనామా చేయించి ఉపఎన్నికలకు వెళ్లాలనే ఆలోచన కాంగ్రెస్‌లో నెలకొంది. కానీ ఈ వ్యూహంలో ప్రమాదం కూడా ఉంది. ఒకరిరెండు మంది ఓడిపోతే రాజకీయంగా నష్టం, అందరూ ఓడితే ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతీయొచ్చు. ఈ భయంలోనే సీఎం జాగ్రత్త పడుతున్నారని తెలుస్తోంది. ఫిరాయించిన వారిలో ఏడునుంచి ఎనిమిది మంది తాము ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని స్పీకర్‌కు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇదే సమయంలో విచారణ ఆధారంగా బీఆర్ఎస్ పిటీషన్‌ను తిరస్కరించే అధికారం స్పీకర్‌కు ఉంది.కానీ,దానం నాగేందర్, కడియం శ్రీహరితో రాజీనామా చేయించక తప్పని పరిస్థితి నెలకొందిబీఆర్ఎస్ అధ్వర్యంలో స్పీకర్‌కు ఫిరాయింపు కేసులు ఇప్పటికే పెండింగ్‌లో ఉన్నాయి. ముఖ్యంగా దానం నాగేందర్, కడియం శ్రీహరి కేసుల్లో సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. నిర్దిష్ట కాలమానంలో నిర్ణయం ఇవ్వకపోతే నేరుగా కోర్టేజోక్యం చేసుకునే అవకాశం ఉంది. ఇది స్పీకర్‌పై నేరుగా ఒత్తిడి పెంచుతోంది. మరోవైపు రేవంత్ రెడ్డి తన ప్రభుత్వాన్ని బలోపేతం చేసుకోవాలంటే ఫిరాయింపు అంశాన్ని చట్టపరంగా, రాజకీయంగా సమతుల్యంగా నిర్వహించాలి. ఏదైనా తప్పు నిర్ణయం పార్టీకి నష్టం కాకుండా రాష్ట్రస్థాయిలో ప్రతికూలతను తెచ్చే అవకాశం ఉందని విశ్లేషకుల అభిప్రాయం.ఫిరాయింపు ఎమ్మెల్యేలు అంశం తెలంగాణ రాజకీయాల్లో కేవలం వ్యక్తుల స్థాయికి పరిమితం కాలేదు. ఇది రాష్ట్రప్రభుత్వ నైతికత, పాలన స్థిరత్వంపై పరీక్షగా మారుతోంది. స్పీకర్ తీర్పు ఒకవైపు రేవంత్ రెడ్డి నేతృత్వాన్ని బలోపేతం చేసే అవకాశం ఇస్తే, మరోవైపు చట్టపరమైన ముప్పు కూడా తలెత్తవచ్చు.

# ఎకో ఫ్రెండ్లీ.. వెదురుతో ట్రెండీ!




వెదురు, మోదుగు ఆకులతోపాటు వరిగడ్డి, మక్కజొన్న బెరడు, బెండు, చెరుకు పిప్పి, వేప చెక్క, వరి పొట్టు, మక్కజొన్న పొట్టు వంటి పదిహేడు రకాల వ్యవసాయ వ్యర్థాలు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటి సాయంతో రోజువారీ జీవితంలో ఉపయోగించే టూత్ బ్రష్, టంగ్ క్లీనర్, దువ్వెన, వాటర్ బాటిల్, ఫ్లాస్క్, ట్రేలు, ప్లేట్లు, గ్లాసులు, కప్పులు, బాక్స్‌లు, స్పూన్లు, గరిటెలు ఇలా వందకుపైగా ఎకో ఫ్రెండ్లీ వస్తువులను డాక్టర్ వేద్ ఉత్పత్తి చేస్తున్నది. మనకు ఆరోగ్యం, ప్రకృతికి ఆహ్లాదం ఇచ్చే మా ప్రొడక్ట్స్‌కి ఇప్పుడిప్పుడే ఆదరణ పెరుగుతున్నది!

'పెన్నులపై మన్ను కప్పితె గన్నులై మొలుస్తయ్' అన్నమాట తరుచుగా వింటుంటాం. పెన్నులు మొలకెత్తడం నిజమే. అయితే.. అవి గన్నులు కావు.. మానులయ్యే మొక్కలు! ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి. కాలుష్యం తగ్గించాలి. పర్యావరణాన్ని కాపాడాలని తేజస్విని సుధ కొలువు మాని కొత్త కెరీర్ ఎంచుకుంది. 'డాక్టర్ వేద్' పేరుతో ప్రతి ఇంట్లో ఉండే ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా ఎకో ఫ్రెండ్లీ వస్తువులు తయారు చేస్తున్నది. ఆమె చేస్తున్న ప్రయత్నాన్ని పంచుకున్నారిలా..

నేను బీటెక్ చదివాను. ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఆపరేషన్స్ టీమ్ లీడర్‌గా పని చేస్తున్నాను. మా ఆయన వెంకటేశ్ కూడా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసేవారు. కరోనా మహమ్మారి వల్ల జనం ఆలోచనల్లో మార్పు వచ్చింది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగింది. ప్రకృతిని కాపాడుకోవాలనే అవగాహన వచ్చింది. అందరిలా నా ఆలోచనల్లోనూ మార్పు మొదలైంది. మేము ఏదైనా సొంతపని ప్రారంభిస్తే ఈ ప్రకృతికి కొంతైనా మేలు చేసేలా ఉండాలనుకున్నాం. ఆ పని మాతోపాటు నలుగురికీ ఉపయోగపడాలని కోరుకున్నాం. చేయబోయేది కొత్తగా ఉండాలన్నదే మా ఆలోచన. అలా గ్లోబల్ వార్మింగ్‌ని తగ్గించే ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తుల గురించి ఆసక్తి కలిగింది. పర్యావరణహిత వస్తువుల వ్యాపారం చేయాలనుకున్నాం. వాతావరణంలో వేడి పెరిగిపోతున్నది. భవిష్యత్‌లో ఈ సమస్య మరింత తీవ్రం కావొచ్చు. గ్లోబల్ వార్మింగ్‌కు ప్లాస్టిక్ వినియోగం పెరగడం కూడా కారణమే. ప్లాస్టిక్‌తో ఆరోగ్య సమస్యలూ ఉన్నాయి. భవిష్యత్‌లో ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాల కోసం ప్రజలందరూ ఆలోచించాల్సిందే! రేపటి అవసరాల కోసం ఈ రోజే ప్రయత్నం మొదలుపెడితే వ్యాపారంలో మంచి భవిష్యత్ ఉంటుంది. నలుగురికి మేలు చేసినవాళ్లం అవుతామని వెదురు, గడ్డి, మరికొన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులతో తయారయ్యే పర్యావరణహిత వస్తువులతో వ్యాపారం చేయాలనుకున్నాం.

**జీరో ప్లాస్టిక్ జర్నీ:** వెదురు మిగతా కలప లాంటిది కాదు. దీనిని నరికితే మళ్లీ పెరుగుతుంది. కాబట్టి పర్యావరణానికి నష్టం ఉండదు. పర్యావరణహితమైన ఉత్పత్తుల తయారీ గురించి మాకు అవగాహన లేదు. వీటి గురించి తెలుసుకునేందుకు మా ఆయనతో కలిసి హైదరాబాద్‌లో కొన్ని వర్క్‌షాప్‌లలో పాల్గొన్నాను. ముంబయి, మరికొన్ని చోట్లకు వెళ్లి ఎకోఫ్రెండ్లీ ఉత్పత్తుల గురించిన సదస్సులకూ హాజరయ్యాం. అక్కడ వివిధ రకాల వస్తువుల తయారీకి వాడే యంత్రాలు, వాటి నిర్వహణ నేర్చుకున్నాను. అలాగే ఈ రంగంలో ఉన్న కొన్ని స్టార్టప్‌లు చూశాం. వాళ్లు వ్యాపారాన్ని ఎలా మొదలుపెట్టారో అధ్యయనం చేశాం. ఫైనల్‌గా ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా జీరో ప్లాస్టిక్ ప్రొడక్ట్స్ తయారు చేయాలనుకున్నాం. కొన్నింటిని పూర్తిగా ఎకో ఫ్రెండ్లీ మెటీరియల్‌తో తయారు చేయడం సాధ్యం కాదు. అలాంటి వాటిని తక్కువ ప్లాస్టిక్‌తో తయారు చేయాలని నిర్ణయించుకున్నాం.

**మొలకెత్తే పెన్ను..:** ఉద్యోగంలో సంపాదించింది పైసా పైసా పొదుపు చేశాం. ఆ డబ్బే మా పరిశ్రమకు పెట్టుబడి. మూడేళ్ల క్రితం హైదరాబాద్‌లోని జీడిమెట్లలో మా ఉత్పత్తి ప్రారంభించాం. మొదట రీసైకిల్ పేపర్‌తో పెన్నులు, పెన్సిళ్ల తయారీ మొదలుపెట్టాం. వాడిన తర్వాత రీసైకిల్ చేసిన పేపర్‌నికొనుగోలు చేశాం. అలాగేఒక యంత్రా న్ని సమకూర్చుకున్నాం. ఒక వర్కర్‌ని పెట్టుకుని పెన్నులు, పెన్సిళ్లు తయారు చేశాం. వీటిని వాడిన తర్వాత పారేస్తే భూమిలో కలిసి పోతాయి. ఎలాగూ భూమిలో వేయాలనే చెబుతున్నాం కదా అని ఈ పెన్నులో ఓ విత్తనం పెడుతున్నాం. వాడిన తర్వాత ప్రతి పెన్ను, పెన్సిల్ మొలకెత్తుతుంది. మానై పర్యావరణానికి మేలు చేస్తుంది!

**నలుగురితో తొలి అడుగు:** మొదట్లో.. వెదురు, కాగితం, గడ్డి, కలపతో వస్తువులు తయారు చేసి అమ్ముతాం అంటే.. 'ఇవి ఎవరైనా కొంటారా?' అంటు చాలామంది చులకన చేసి మాట్లాడారు. అయినా మంచి ఉద్దేశంతో కొనసాగించాం. సమాజానికి అవసరమైనదే చేస్తున్నాం. ఆదరణ ఉంటుందనుకున్నాం. మొదటి ఏడాదిలో జనానికి అర్థం కాలేదు. ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా టూత్ బ్రష్‌లు, పెన్నులు, వాటర్ బాటిళ్లు, ట్రేలు, కిచెన్ వేర్, టిఫిన్ ప్లేట్స్, బౌల్స్, గ్లాస్‌లు, కప్పులు ఉంటాయని చాలామందికి తెలియదు. ఎవరో ఒకరు చూసి వాడి, బాగుందని అంటే మిగతావాళ్లు ఆసక్తి చూపుతారు. అలా మా ఉత్పత్తులకూ నిదానంగా ఆదరణ పెరిగింది. కొన్నాళ్లకు లులూ మాల్‌లో స్టాల్ పెట్టాం. అది చూసిన జనం 'ప్లాస్టిక్ వదిలేద్దామనుకుంటున్నాం. కానీ, వేరే ప్రత్యామ్నాయం లేక వాడక తప్పట్లేదు. ఇంతకాలం తెలిసి తప్పు చేశాం. ఇక చేయం' అన్నారు. అలాంటి వాళ్ల ఆదరణతోనే మేం నిలబడగలిగాం. ఇలాంటి ప్రొడక్ట్స్ ఉంటాయని జనానికి చెప్పాలని ప్రదర్శనల్లో పాల్గొంటున్నాం. నలుగురికీ పరిచయం చేస్తున్నాం. కిచెన్‌లో ప్లాస్టిక్ వస్తువులు వాడకూడదు. ముఖ్యంగా పసుపు, ఉప్పు, కారం వాటిల్లో నిల్వచేయకూడదు. కూరగాయలు కోసే పీట (చాపింగ్ బోర్డ్) ప్లాస్టిక్‌దైతే రోగాలు కొని తెచ్చుకున్నట్టే! వెదురుతో మేం తయారు చేసిన కంటెయినర్లు, చాపింగ్ బోర్డ్ కొనడానికి ఎక్కువమంది ఇష్టపడ్డారు. ఎక్కడెక్కడి నుంచో వస్తున్నారు. దానికి తగ్గట్టే కొత్త కొత్త వస్తువులు తయారు చేస్తున్నాం. రెండో ఏడాది నాటికి మేం నిలదొక్కుకున్నాం. మొదట్లో ఉద్యోగాలు చేస్తూనే వీటిని తయారు చేసేవాళ్లం. వీటికి ఆదరణ, ఆర్డర్లూ పెరిగాయి. ఆయన ముందు జాబ్ మానేశారు. ఇది చూసుకోవాలని నేనూ మానేశాను. తర్వాత కాలంలో వెదురుతో ఫర్నిచర్ తయారీలోకి వచ్చాం. మల్లాపూర్‌లో బ్యాంబూ ఫర్నిచర్ తయారీ యూనిట్ పెట్టాం. వెదురుతో కుర్చీలు, సోఫాలు, టేబుళ్లు, బుట్టలు, షెల్ఫ్, ల్యాంప్ హ్యాంగర్, ఇంటీరియర్ డెకరేటివ్స్ తయారు చేసి అమ్ముతున్నాం. వెదురుతో ఏది కావాలని అడిగినా వాటిని తయారు చేసి ఇస్తాం. ఉద్యోగం కంటే ఇందులోనే ఎక్కువ ఆదాయం వస్తున్నది. రెండేళ్లలో కోటిన్నర రూపాయలు టర్నోవర్ సాధించాం. మేం సక్సెస్ అయ్యామనడానికి ఇంతకంటే ఏం కావాలి?! **జీరో పొల్యూషన్:** తయారీ రంగంలో ప్లాస్టిక్‌ని వేడి చేయడం వల్ల కార్బన్-డై-ఆక్సైడ్ విడుదలవుతుంది. మా తయారీ యూనిట్ నుంచి ఆ విషవాయువు విడుదల కాదు. మేము తయారు చేసే పాత్రలు, గృహోపకరణాలు, గృహాలంకరణ వస్తువులు యంత్రాల సాయంతో తయరు చేస్తాం.

## థైరాయిడ్‌ను తరిమేద్దాం!




**మహిళల్లో సాధారణంగా కనిపించే సమస్య.. థైరాయిడ్. మారుతున్న ఆహారపు అలవాట్లు, హార్మోన్లలో మార్పులు, జీవనశైలి లోపాలు.. ఈ సమస్య రావడానికి ఎన్నో కారణాలు. ఒకప్పుడు పెద్దవారిలోనే కనిపించేది. ఇప్పుడు పిల్లలనూ వేధిస్తున్నది. దాంతో, చిన్నప్పటి నుంచే మందులు వాడాల్సిన పరిస్థితి వస్తున్నది. అయితే, థైరాయిడ్ సమస్యకు యోగాతో చెక్ పెట్టొచ్చని చెబుతున్నారు నిపుణులు. ప్రాథమిక దశలో ఉన్న ఈ సమస్యను.. కొన్ని ఆసనాలతో కట్టడి చేయొచ్చని అంటున్నారు.**

సూర్య నమస్కారం: అత్యంత సాధారణమైన ఈ యోగాసనం.. శరీరం మొత్తాన్నీ ఉత్తేజపరుస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. గొంతు, మెడ ప్రాంతాన్ని సున్నితంగా సాగదీస్తూ చేసే సూర్యనమస్కారం.. థైరాయిడ్ పనితీరును మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా సాధన చేస్తే.. మంచి ఫలితం ఉంటుంది.

సర్వాంగాసనం: థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరచడంలో, థైరాక్సిన్ అనే హార్మోన్ ఉత్పత్తిని నియంత్రించడంలో సర్వాంగాసనం సాయపడుతుంది. ఈ ఆసనం.. కాళ్ల నుండి తల వరకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. థైరాయిడ్ సమస్యలను నిర్మూలిస్తుంది.

సింహాసనం: గొంతును సున్నితంగా సాగదీస్తూ.. థైరాయిడ్ గ్రంథిని నేరుగా ప్రేరేపిస్తుంది సింహాసనం. థైరాయిడ్ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపే ఒత్తిడి, ఆందోళనను చిత్తు చేస్తుంది. నిత్యం సాధన చేస్తే.. గొంతు కండరాలు బలంగా తయారవుతాయి. హార్మోన్ల సమతుల్యత మెరుగుపడుతుంది. మత్స్యాసనం: ఈ ఆసనం.. మెడను సాగదీసి థైరాయిడ్ గ్రంథిని ప్రేరేపిస్తుంది. ఒత్తిడి స్థాయిలను నియంత్రిస్తుంది. కండరాలు, కీళ్లను దృఢంగా మారుస్తుంది. శరీరానికి కావాల్సిన విశ్రాంతిని ఇవ్వడంతోపాటు థైరాయిడ్ లోపం వల్ల కలిగే మానసిక కల్లోలం, నిరాశను నివారించడంలో సాయపడుతుంది.

ఇవీ ముఖ్యమే..: యోగాతో పాటు కొన్ని సూచనలు పాటించినప్పుడే.. మంచి ఫలితం కనిపిస్తుంది. ఖాళీ కడుపుతోనే యోగా చేయాలి. థైరాయిడ్ మందులను యోగా భర్తీ చేయదు. మందులకు మద్దతుగానే ఆసనాలను అభ్యసించాలి. సమతుల ఆహారం, తగినంత నిద్రతోపాటు సమయానికి మందులు తీసుకోవడం ముఖ్యం.




# ఆకుపచ్చ రంగులో ఉండే ఈ ఆహారాలను రోజూ తినండి..



ఆకుకూరలు, కూరగాయలతోపాటు పలు ఇతర ఆహారాలు కూడా ఆకుపచ్చ రంగులో ఉంటాయన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆకుపచ్చ రంగులో ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. ఆకుపచ్చ రంగులో ఉండే ఆహారాలను పోషకాలకు గనిగా చెబుతుంటారు. ఈ ఆహారాల్లో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా అనేక రకాల విటమిన్లు, మినరల్స్, ఫైబర్, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ ఆహారాల్లో క్లోరోఫిల్ అనే వర్ణ ద్రవ్యం కూడా ఎక్కువగానే ఉంటుంది. అందుకనే అవి ఆకుపచ్చ రంగులో ఉంటాయి. అయితే ఆకుపచ్చ రంగులో ఉండే ఆహారాలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఇవి మన శరీరానికి పోషణను, శక్తిని అందిస్తాయి. జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేలా చూస్తాయి. మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి.

**ఎముకల దృఢత్వానికి..:** ఆకుపచ్చ రంగులో ఉండే ఆహారాల్లో పాలకూర ఒకటి. ఇందులో ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ ఎ, ఐరన్, లుటీన్ అధికంగా ఉంటాయి. పాలకూరను తింటే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. పాలకూరలో ఉండే విటమిన్ కె, క్యాల్షియం ఎముకలకు మేలు చేస్తాయి. ఇందులో ఉండే లుటీన్, జియాజాంతిన్ అనే పోషకాలు కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కళ్లలో శుక్లాలు ఏర్పడకుండా చూస్తాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. అలాగే ఆకుపచ్చని ఆహారాల్లో బ్రోకలీ కూడా ఒకటి. ఇది చూసేందుకు అచ్చం కాలిఫ్లవర్ లా ఉంటుంది. కానీ అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో విటమిన్లు సి, కెలతోపాటు ఫైబర్, సల్ఫోరాఫేన్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపిస్తాయి. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు.


**కొలెస్ట్రాల్ స్థాయిలకు..:** అవకాడోలు కూడా ఆకుపచ్చ రంగులో ఉంటాయి. వీటిల్లో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. అలాగే వీటిల్లో పొటాషియం, విటమిన్ కె, ఫోలేట్ అధికంగా ఉంటాయి. అవకాడోల ను తినడం వల్ల గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే ఆకుపచ్చ రంగులో ఉండే గ్రీన్ టీని కూడా రోజూ తీసుకోవా లి. ఇందులో పాలిఫినాల్స్, ఎల్-థియానైన్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందువల్ల గ్రీన్ టీని సేవిస్తుంటే మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చువుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడవచ్చు. మానసిక ప్రశాంతత లభిస్తుంది. **పెద్ద పేగు ఆరోగ్యానికి..:** ఇక ఆకుపచ్చ రంగులో ఉండే బీన్స్, అదే రంగులో ఉండే అలసందలను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. వీటిల్లో ఫైబర్‌తోపాటు విటమిన్లు కె, సి, మాంగనీస్ అధికంగా ఉంటాయి. కనుక వీటిని తింటే పెద్ద పేగు ఆరోగ్యంగా ఉంటుంది. వీటిల్లో ఉండే సిలికాన్ వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కివి పండ్లను కూడా తినవచ్చు. ఇవి కూడా ఆకుపచ్చ రంగులో ఉంటాయి. ఈ పండ్లలో విటమిన్లు సి, కె, ఫైబర్, సెరొటోనిన్ అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఏర్పడదు. నిద్ర లేమి తగ్గుతుంది. పడుకున్న వెంటనే గాఢంగా నిద్రిస్తారు. ఇలా ఆకు పచ్చ రంగులో ఉండే ఆహారాలను రోజూ తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# బాసు మనసును గెలిచేద్దాం..



బాసో భిన్న రుచిః. ఒక్కో బాస్ వ్యక్తిత్వం.. ఒక్కోలా ఉంటుంది. ఒకరిలో చండశాసనుడు ఉంటే.. మరొకరిలో జాలి, జాలీనెస్ కనిపిస్తుంది. వారి మనసును బట్టే.. కిందిస్థాయి ఉద్యోగుల పనితీరు ఆధారపడి ఉంటుంది. కాబట్టి, బాధ్యతలతోపాటు.. బాస్ మనసునూ గెలవాల్సిన అవసరం ఉన్నది. అప్పుడే.. పనిప్రదేశాల్లో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుంది. యాజమాన్యం మనసెరిగి ఉండటం.. వృత్తిపరమైన వృద్ధికి, కొత్త అవకాశాలకూ తలుపులు తెరుస్తుంది. బాస్‌తో మంచి అనుబంధాన్ని కొనసాగించాలంటే.. ముందు తన ప్రాధాన్యతలు, లక్ష్యాలు, తను ఎదుర్కొనే ఒత్తిళ్లను అర్థం చేసుకోండి. అందుకు తగ్గట్టుగా మీరూ బాధ్యతలు తీసుకోండి. 'అది నా పని కాదు!' అన్నట్లుగా వ్యవహరిస్తే.. మీ ఎదుగుదల అక్కడే ఆగిపోతుందని గుర్తుంచుకోండి. మంచి కమ్యూనికేషన్.. యాజమాన్యానికి-ఉద్యోగికి మధ్య నమ్మకమైన బంధాన్ని బలపరుస్తుంది. అందుకే, ఇద్దరి మధ్య మాటలకు మూడో వ్యక్తికి అవకాశం ఇవ్వకండి. పనికి సంబంధించిన విషయాలపై నేరుగా వారితోనే సంభాషించండి. ఈమెయిల్‌లు, ఫోన్‌కాల్స్, ముఖాముఖి సంభాషణలు.. ఎలాగైనా బాస్‌తో కమ్యూనికేట్ అవ్వండి. ఇది.. మీ బంధానికి హాని కలిగించే అపార్థాలనూ నివారిస్తుంది. మీకు అప్పగించిన పనిని ప్రాణం పెట్టి పూర్తిచేయండి. 'ది బెస్ట్ ఔట్‌పుట్' ఇవ్వడానికి ప్రయత్నించండి. నాణ్యమైన పనిని.. సమయానికి అందించడం వల్ల మీ శక్తిసామర్థ్యాలపై మీ బాస్‌కు విశ్వాసంపెరుగుతుంది. బాధ్యతలు తీసుకోవడంతోపాటు సవాళ్లు తలెత్తినప్పుడు జవాబుదారీగా ఉండండి. మీ వర్క్ ఔట్‌పుట్‌పై బాస్ అభిప్రాయం ఏమిటో తెలుసుకోండి. ఏవైనా సమస్యలుంటే.. రక్షణాత్మకంగా వ్యవహరించకండి. తన అభిప్రాయానికి సానుకూలం గా ప్రతిస్పందించండి. మీ పనితీరును మరింత మెరుగు పరుచుకోవడానికి ప్రయత్నించండి. పనిసామర్థ్యం కన్నా.. వృత్తిపరమైన విశ్వసనీయత, నమ్మకంచాలా ముఖ్యం. సంస్థపట్ల విశ్వసనీయంగా ఉండటం, పనిని బాధ్యతగా నిర్వహించడం.. యాజమాన్యానికి మిమ్మల్ని మరింత దగ్గర చేస్తుంది. ఇక మీరు ఎంత పనివంతులైనా, పనిపై ఎంత పట్టు ఉన్నా.. బాస్ దగ్గర కుప్పిగంతులు వేయకండి. 'నాకు తెలుసు!' అన్న వ్యవహారశైలిని వదిలివేయండి. బాస్ అభిప్రాయాలు, సలహాలు-సూచనలకు తప్పకుండా స్థానం ఇవ్వండి.

# యూరప్‌పై అమితాసక్తి



మనదేశంలో శీతాకాలానికి వివాహాల సీజన్‌గా పేరున్నది. నవంబర్, డిసెంబర్‌లో దేశవ్యాప్తంగా 50 లక్షల వివాహాలు జరిగే అవకాశం ఉన్నది. దాంతో, హనీమూన్, వివాహానంతర ప్రయాణాలకు దరఖాస్తు చేసుకునేవారి సంఖ్య పెరుగుతున్నది. ఈ క్రమంలో నూతన వధూవరు లు తమ మొదటి విదేశీ పర్యటన కోసం యూరప్ దేశాలను ఎంచుకుం టున్నట్లు వీసా ప్రాసెసింగ్ ప్లాట్‌ఫామ్'అట్లీస్' వెల్లడించింది. ఈ మేరకు 25 నుంచి ఫిబ్రవరి 2026 కోసం చేసిన దరఖాస్తులకు సంబంధించిన డేటాను నివేదించింది. దీని ప్రకారం.. ఈ సీజన్లో వీసా దరఖాస్తుదారులలో మిలీనియల్స్ 54 శాతం ఉన్నారని అట్లీస్ చెబుతున్నది. ఈ జనరేషన్ వారు ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నారు. భారీ ప్రయాణాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దాం తో, యూరప్ ట్రిప్స్‌కు ప్లాన్ చేస్తున్నారు. ఖర్చులకు వెనకాడకుండా.. నచ్చిన ప్రదేశాలను చుట్టి వస్తున్నారు. మిలీనియల్ ప్రయాణికులలో సగం మంది స్కెంజెన్ దేశాలకు ప్రయాణం కడుతున్నారు.

వారితోపాటు జెన్-జెడ్ కూడా ప్రయాణాల్లో తమ ప్రాబల్యాన్ని పెంచుకుంటున్నారు. ప్రస్తుత దరఖాస్తుదారులలో 25 శాతం మంది వాళ్లే ఉన్నారు. ఇక మొత్తం ప్రయాణికులలో మహిళల వాటా.. 34 శాతం ఉన్నది. నగరాల పరంగా చూసుకుంటే.. ఢిల్లీ, ముంబయి, బెంగళూరు నగ రాల నుంచి ఎక్కువమంది విదేశీ పర్యటనలకు ఆసక్తి చూపుతున్నారు. అదే సమయంలో లక్నో, లుథియానా, సూరత్ లాంటి టైర్-2 నగరవాసులు కూడా ఫారిన్ ట్రిప్ వేసేందుకు ముందుకొస్తున్నారు. ఇకహనీమూన్‌తోపాటు క్రిస్మస్ సీజన్‌ను ఆస్వాదించడానికీ పలువురు యూరప్ దేశాల్లో పర్యటిస్తున్నారు.



# కాలం గర్భంలోకి మావోయిస్ట్ పార్టీ !

మావోయిస్టుల చరిత్ర ముగిసినట్లుగానే భావించాలి. ఉవ్వెత్తున ఎగిసిన పీపుల్స్‌వార్ ఇప్పుడు గతచరిత్రగా మిగిలిపోయింది. ప్రజలతో సంబంధాలు, ప్రజల సమస్యలపై పోరాటం ఉన్నంత వరకు వారు బలంగా ఉన్నారు. ప్రజల అండదండ ఉన్నంత వరకు ఉద్యమం బలంగా సాగింది. కానీ కేవలం అడవికే పరిమితమై, ప్రజలకు దూరమైన నేపథ్యంలో వారికి అండదండలు కరువయ్యాయి. కొండపల్లి సీతారామయ్య మొదలు, గణపతి వరకు పీపుల్స్‌వార్ ఉండగా బలమైన విప్లవపార్టీగా వెలుగొందింది. అలాగే గ్రామస్థాయిలో ప్రజల మన్ననలు పొందింది. ప్రజల సమస్యలపై నిలదీసేలా ఉద్యమాన్ని నిర్మించింది. రాజకీయ నాయకులు గ్రామాలకు వెళ్లాలంటేనే భయపడేలా చేసింది. భూకమందులు పారిపోయి పట్టణాలకు చేరారు. రైతులకు అండగా నిలిచారు. మొత్తంగా సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడం, వారికి మేం అండగా ఉన్నామని చెప్పడం ద్వారా బలమైన విప్లవపార్టీగా నిలిచింది. కానీ ప్రజలతో దూరం అయినందున క్రమంగా పార్టీ బలహీనపడుతూ వచ్చింది. అంతెందుకు మావోయిస్ట్ పార్టీగా మారిన తరవాతనే దాని పతనం ప్రారంభమయ్యింది. గ్రామాల్లో మొదలు పట్టణాల్లో కూడా మావోలు దందాలు మొదలు పెట్టారు. కేవలం దందాలు చేసి బెదరించుకునే బ్యాచ్‌గా మారింది. పట్టణాల్లో మావో అగ్రనేతల విలాసాలు బయట పడ్డాయి. పోలీసులకు దొరికిపోయారు. కొందరు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఇలా ఆ పార్టీలో కల్చర్ మారింది. ప్రజల పక్షాన పోరాడాలన్న లక్ష్యం పోయింది. దీనికితోడు ప్రపంచం మారుతోంది. అడవుల్లో ఉండి పోరాడేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఎవరికి వారు తమ కెరీర్ కోసం చదువులను కొనసాగించారు. ఒకప్పుడు డాక్టర్లు, ఇంజనీర్లు వంటి వారు పీపుల్స్‌వార్‌కు ఆకర్శితులయ్యారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. సిద్దాంతాలకు ఆకర్శితమై పోరాడే వారు లేరు. ప్రజలు ఏదో పనిచేసుకుని బతికేందుకే సిద్దంగా ఉన్నారు. విదేశీ విద్య అందుబాటులోకి రావడంతో యువత విదేశాల బాట పట్టింది. ఇలా రిక్రూట్‌మెంట్లు ఆగిపోయాయి. ఉన్నవారు అడవులకు పరిమితం అయ్యారు. అలాగే పోలీస్ నిర్బంధం వల్ల పార్టీ విస్తరణ అన్నది లేకుండా పోయింది. మొత్తంగా ఒకప్పుడు పీపుల్స్‌వార్‌గా ఉన్న పార్టీ క్రమేణా ప్రాభవం కోల్పోయి మావోయిస్ట్ పార్టీగా మరింత పతనం అయ్యింది. అగ్రనేతల దూరదృష్టి లోపం, విభేదాలు, లొంగుబాట్లు ఇలా అంతా కలసి నిర్వీర్యం అయ్యింది. దీనికితోడు పోలీస్ నిర్బంధం పెరిగింది. గతంలో కూడా నిర్బంధం ఉన్నా ప్రజలు తమ కడుపులో పెట్టుకుని దాచుకున్నారు. ఇకపోతే నమ్ముకున్న గిరిజనులను ఇన్‌ఫార్మర్ల పేరుతో మట్టుపెట్టారు. కిరాతక హత్యలకు పాల్పడ్డారు. గొడ్డలితో నరికి వేయడం,కాళ్లూ చేతులు నరకడం వంటి కిరాతక చర్యలకు పాల్పడ్డారు. పోలీసులు ఎంతగా హింసకు పాల్పడ్డారో అంతకు మించి అన్నట్లుగా నక్సల్స్ హింససాగింది. వారి పతనావస్థకు ఇవన్నీ కారణాలుగానే చూడాలి. తాజాగా హిడ్మా ఎన్‌కౌంటర్‌తో అగ్రనేతలంతా మట్టికరిచినట్లే. కొందరు లొంగిపోయారు. మరికొందరు నేలకొరిగారు. ఇటీవల మల్లోజుల తదితర అగ్రనేతలు లొంగిపోవడం కూడా ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించు కునేందుకే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఇన్నేళ్ల సుదీర్ఘ పోరాటంలో మావోయిస్టులు సాధించిందేమీ లేదు. వేలాదిమందిని వారు పొట్టన పెట్టుకున్నారు. అలాగే వేలాదిమంది మావోలు కూడా మృత్యువాత పడ్డారు. చివరకు ఉద్యమపార్టీ సాధించింది సున్నా అనే చెప్పాలి. మారేడిమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు ఐదుగురు చనిపోయిన క్రమంలో ప్రతి ఒక్కరూ అవలోకన చేసుకోవాలి. అడవుల బాట పట్టిన మావోల కారణంగా ఎందరో జీవితాలు నాశనం అయ్యాయి. ఎందరో తమ వృత్తిని, చదువును వదిలి పోరాటంలో దూకడంతో కుటుంబాలను రోడ్డున పడేశారు. వందలాదిమంది తల్లిదండ్రులకు గర్భశోకం మిగిల్చారు. తాజాగా మారేడిమిల్లిలో జరిగిన హిడ్మా ఎన్ కౌంటర్‌లో తప్పించుకున్న ఆరుగురు కూడా హతమయ్యారని అధికారులు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జీ ఎన్‌కౌంటర్‌లో మరణించాడని వస్తున్న సమాచారాన్ని పోలీసులు ఖండించారు. అయితే పోలీసులు పట్టుబట్టి అడవులను జల్లెడ పడుతున్నారు. దీంతో వారు తప్పించుకునే పరిస్థితి లేకుండా పోయింది. అందుకే పోలీస్ తూటాలకు నేలకొరగక తప్పడం లేదు. పీపుల్స్‌వార్ ఒక సిద్దాంతం కోసం ఆవిర్భవించింది. ఒక నిబద్దతో పనిచేసింది. ప్రజల సమస్యలపై పోరాటం, రాజకీయ అవినీతిపై నిక్కచ్చిగా పోరాడింది. ప్రజలకు అండగా నిలిచింది. పెత్తందార్లు భరతం పట్టింది. అక్రమాలను నిలదీసింది. భూస్వామ్య విధానాలపై పోరాడింది. కానీ అవేవీ ఇప్పుడు నిలవలేదు. పీపుల్స్‌వార్ ఉన్నంత కాలం గ్రామస్థాయిలో కొంత భయం ఉండేది. ఎక్కడ వారికి తెలిస్తే తమను చంపేస్తారేమో అన్న భయం ఉండేది. అయితే ఇన్నేళ్ల పోరాటంలో ఏం సాధించా రన్నది ప్రశ్న. ఈ ప్రశ్న ప్రతి ఒక్కరూ వేసుకోవాలి. పాటలు, రెచ్చగట్టే ప్రసంగాలతో అప్పట్లో మావోల్లో చేరడానికి చాలామంది వచ్చేవారు. పశువుల కాపరులు కూడా దళాల్లో చేరారు. ఇప్పుడా పరిస్థితి లేదు. రాజ్యం ఎప్పుడూ బలవంతమనైదని గుర్తించాలి. ప్రజల అండకూడా లేకపోవడంతో మావోల అణచివేత ప్రభుత్వాలకు సులువుగా మారింది. కాలానుగుణంగా టెక్నాలజీ మారింది. యువత కెరీర్ కోసం దేశం విడిచి పోతున్నారు. చదువుకోకుండా మావోల్లో చేరేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఈ పరిణామాలన్నీ మావోలు బలహీనపడడానికి కారణం అయ్యాయి. వెరసి మావోయిస్టులను ఏరిపారేయడం ప్రభుత్వాలకు సులువుగా మారింది. ఇకపోతే ఆధునిక కాలంలో మారిన పరిస్థితుల్లో మావోల పాత్ర కూడా లేకుండా పోయింది. అందుకే క్రమేపీ వారి ప్రాబల్యం తగ్గడంతో పాటు, అంతర్ధానానికి కారణమయ్యింది. అందుకే వారి పోరాటాలకు ఆదరణ లేకుండా పోయింది. నిజానికి వారు పోరాడుతున్నది కూడా ఏమీ లేదు. అలాంటప్పుడు వారు అడవుల్లో ఇంకా ఉండడం దండగ. ఉన్నవారు లొంగిపోతే ప్రాణాలైనా దక్కుతాయి. అడవిలో ప్రశాంతత ఉంటుంది. సిద్దాంతలకు విలువ లేనప్పుడు అది ఏ పార్టీ అయినా పతనం కావాల్సిందే. రాజకీయ పార్టీ అయినా, పీపుల్స్ పార్టీ అయినా చరిత్రలో కనుమరుగు కావాల్సిందే. ఇప్పుడు అదే జరుగుతోంది.

## ధాన్యం కొనుగోలు ఎప్పుడు జేసీ సార్?



**ఏన్కూర్,తెలంగాణ దిశ :** ఎండనకా వాననకా ఆరుగాలం పండించిన రైతుకు ధాన్యం అమ్ముకునే సమయానికే చేదు అనుభవం ఎదురవుతున్న పరిస్థితి నెలకొంది. తుఫాను ప్రభావంతో రైతులు అల్లకల్లోలమైనా, ధాన్యం సాగు కోసం రైతు పెట్టిన కష్టం తీరా అంతుచిక్కని అవుతోంది. కష్టపడి పండించిన ధాన్యాన్ని కల్లాల్లో ఆరబోసి, కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఉన్న రైతులు, అమ్మకాల కోసం కల్లాల దగ్గర రోజూ నిరీక్షించాల్సిన పరిస్థితి వచ్చింది. ఏన్కూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఎప్పుడు ఓపెన్ చేస్తారు జాయింట్ కలెక్టర్ సార్ అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. గత పది రోజులుగా కల్లాల్లో ఆరబోసిన ధాన్యం పూర్తిగా ఎండిపోతోంది. రైతులకు మద్దతు ధర కల్పించి, కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ధాన్యం సాగు చేసిన రైతులు జాయింట్ కలెక్టర్ సార్‌ను వేడుకుంటున్నారు.


## 1673 రోజులుగా దాతల సహకారంతో పేదలకు ఆగని అన్నదాన సేవలు

**వేములవాడ,తెలంగాణ దిశ :** మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1673 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం లో భాగంగా రోజున దాతలు అందించిన సహకారంతో లక్ష్మీగణప తి,రాజన్న,భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు,అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నదాతలుగా వరంగల్ వాస్తవ్యులు పోమార్ లక్ష్మీ శ్రీనివాస్ దంపతులు,పిల్లి శ్రీనివాస్ చిన్నారులు పిల్లి అన్షు,పిల్లి నిహాల్,రుద్రంగి రాఘవేంద్ర శర్మ సుచిత్ర దంపతులు,కీ.శే. ఉప్పుల శ్రీరాములు కుటుంబ సభ్యులు,ద్వారక శేఖర్ శ్రీదేవి దంపతులు శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహాలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు,దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత,కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు,శిరీష సాయిచంద్ర దంపతులు,శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని ఒక్క పూటనైనా పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.

# డిసెంబర్ 9వరకు ప్రజాపాలన వారోత్సవాలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలన వారోత్సవాల అనంతరం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం సమావేశంలో డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ వారోత్సవాల అనంతరం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ పరంగా 42% రిజర్వేషన్లు కల్పిస్తూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. అయితే మొదట గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది ప్రభుత్వం. మార్చి 31లోపు 15వ ఆర్థిక సంఘం కాలపరిమితి ముగియనుండడంతో అప్పటిలోగా ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తోంది. అలా కుదరకపోతే.. గ్రామాలకు రావాల్సిన దాదాపు రూ.3వేల కోట్ల నిధులు కోల్పోతామని భావిస్తోంది ప్రభుత్వం. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించింది. పార్టీ పరంగానూ 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.దీనిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేస్తోంది. మంత్రివర్గ సమావేశంలో గ్రామీణ పాలనను పునరుద్ధరించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకోవడంతోపాటు.. అధికారులు దీనిపై కసరత్తు ముమ్మరం చేశారు.. అంతా సవ్యంగా జరిగితే.. వచ్చే పది రోజుల్లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. డిసెంబర్ 15లోపు మొత్తం ప్రక్రియ పూర్తిచేయాలన్న లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్ధేశించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న 23% బీసీ రిజర్వేషన్లను మొత్తం రిజర్వేషన్లు 50%కు లోపే ఉండేలా గ్రామాల వారీగా పునర్విభజన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేక కమిషన్‌కు రిజర్వేషన్ల ఖరారుపై ఆదేశాలు పంపనుంది. ఈ ప్రక్రియకు వారం రోజులు పట్టే అవకాశం ఉందని అంచనా. కమిషన్ నివేదిక వచ్చేనాటికి రెండు?మూడు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడనుంది.పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితం అయినప్పటికీ, పార్టీ తరఫున పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యుల ఎంపికలో కనీసం 42% బీసీలను ఇవ్వాలని, అవసరమైతే 60% వరకు అవకాశమివ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జ్‌లకు స్పష్టంగా తెలియజేయాలని ఆయన మంత్రులకు దిశానిర్దేశం చేశారు.ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు ఎన్నికలు పూర్తి చేయకపోతే గ్రామీణ సంస్థలకు కేటాయించాల్సిన రూ.3,000 కోట్ల ఆర్థిక సంఘ నిధులు కోల్పోయే ప్రమాదం ఉందన్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ వేగవంతమైన నిర్ణయం తీసుకుందరిజర్వే షన్లలో 50% పరిమితిని దాటకూడదన్న హైకోర్టు, సుప్రీంకోర్టు సూచనల నేపథ్యంగా ప్రత్యేక కమిషన్‌నే రిజర్వేషన్ల ఖరారుకు బాధ్యుల్ని చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 24న హైకోర్టు పరిశీలన అనంతరం వచ్చే క్యాబినెట్ సమావేశంలో మరిన్ని నిర్ణయాలు తీసుకోనున్నారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులు విడిగా సమావేశమై జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో వచ్చిన విజయంపై చర్చించారు. ఈ గెలుపు ప్రజలు ప్రభుత్వ పనితీరు పట్ల చూపించిన విశ్వాసానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. బీసీలు, ముస్లింలు, సెటిలర్ల ఓటు బ్యాంక్ పార్టీకి మరింత బలం చేకూర్చుతోందని తెలిపారు. ఇదే ఉత్సాహంతో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ విజయం సాధించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు.

# బ్యాంకు మేనేజర్ కు హనీట్రాప్..



- ఏకాంతంగా గడిపిన సమయంలో సెల్ ఫోన్ తో రికార్డ్ చేసి బెదిరింపులు
- 10 లక్షలు ఇవ్వాలని బ్యాంక్ మేనేజర్ కు ఫోన్
- పోలీసులను ఆశ్రయించడంతో బయటపడ్డ తల్లీకొడుకుల నిర్వాకం

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**ఈజీ మనీ కోసం ఓ ప్రబుద్ధుడు తల్లినే ఎరగా వేశాడు. ఓ బ్యాంకు మేనేజర్ ను హనీట్రాప్ లో ఇరికించి, లక్షలు వసూలు చేయాలని ప్లాన్ వేశాడు. తన తల్లితో ఆ మేనేజర్ ఏకాంతంగా గడిపినపుడు సెల్ ఫోన్ తో రికార్డు చేసి బెదిరింపులకు దిగాడు. అయితే, బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో తల్లీకొడుకుల నిర్వాకం బయటపడింది. కర్ణాటకలోని విజయపుర జిల్లా ఇండి పట్టణంలో చోటుచేసుకుందీ ఘటన. వివరాల్లోకి వెళితే.. ఇండి పట్టణంలోని ఒక బ్యాంకు మేనేజరుకు కొంతకాలం క్రితం కొబ్బరి బొండాలు అమ్మే మహిళ (44)తో పరిచయమైంది. బ్యాంకు పక్కనే కొబ్బరి బొండాలు అమ్ముతుండడంతో సదరు మహిళతో మాటామాటా పెరిగింది. ఈ పరిచయాన్ని అడ్డుపెట్టుకుని మేనేజర్ ను హనీట్రాప్ లో ఇరికించేందుకు ఆ మహిళ కొడుకు (24) కుట్ర చేశాడు. ఇందుకు తల్లి కూడా సహకరించడం గమనార్హం. తల్లీకొడుకుల పథకం ప్రకారం ఈ నెల 1న ఆ మహిళ బ్యాంక్ మేనేజర్ ను తన ఇంటికి ఆహ్వా నించింది. ఇంట్లో తాను మాత్రమే ఉంటానని, సరదాగా గడుపుదామ ని పిలిచింది. ఇంటికి వచ్చిన మేనేజర్ తో ఆమె సన్నిహితంగా ఉన్న సమయంలో కిటికీలో సెల్ ఫోన్ పెట్టి వీడియో తీసింది. ఆ ఫోన్ ను గమనించిన మేనేజర్ ప్రశ్నించగా.. ఆ ఫోన్ పాడైపోయిందని జవాబిచ్చింది. ఆ తర్వాత నాలుగు రోజులకు మేనేజర్ కు ఫోన్ చేసి తామిద్దరూ ఏకాంతంగా గడిపిన సంఘటనను గుర్తుతెలియని వ్యక్తులు రికార్డు చేశారని, ఆ వీడియో పంపించి బెదిరిస్తున్నారని నాటకమాడిం ది. వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించింది. ఆ మహిళ కొడుకు, అల్లుడు, ఓ పత్రిక విలేకరి.. ముగ్గురూ కలిసి బ్యాంకు మేనేజర్ కు ఫోన్ చేసి రూ.10 లక్షలు డిమాండ్ చేశారు. అడిగిన సొమ్ము వెంటనే ఇవ్వకుంటే ఆయన రాసలీలల వీడియోను టీవీలో ప్రసారం చేస్తామని బెదిరించారు. దీంతో కంగుతిన్న బ్యాంకు మేనేజర్.. పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు.. మొబైల్ నెంబర్ ఆధారంగా దర్యాప్తు జరిపి కొబ్బరి బొండాలు అమ్మే మహిళ కొడుకును అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ప్రస్తుతం తల్లి, మిగతా ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. ఈ తల్లీకొడుకులు గతంలో కూడా ఇదే తరహాలో పలువురిని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేశారని పోలీసుల దర్యాప్తులో తేలింది.

# ఆ గ్రామంలో వీధి కుక్కల స్వైర విహారం..



**అనంతగిరి,తెలంగాణ దిశ :** అనంతగిరి మండల వ్యాప్తంగా ప్రతిగ్రామాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పగలు, రాత్రి అనే తేడా లేకుండా విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఒక్కో గ్రామంలో వందల సంఖ్యలో కుక్కలు ఉన్నాయి. చాలా గ్రామాల్లో గొర్రెలు, మేకలు, కోళ్లను చంపి తింటున్నాయి. అంతేకాకుండా చాలామంది కుక్కకాటుకు గురవుతున్నారు. రాత్రివేళల్లో వీధుల్లో తిరుగుతూ అరుస్తుండడంతో నిద్రపట్టని పరిస్థితులు నెలకొంటున్నాయని ప్రజలు వాపోతున్నారు. కుక్కల స్వైర విహారంతో ఇంటి నుంచి అడుగు బయట పెట్టాలంటే జనం జంకుతున్నారు. పలు గ్రామాల్లో వీధి దీపాలు సైతం సరిగా లేకపోవడంతో కుక్కలు గుంపులు, గుంపులుగా సేద తీరుతున్నారు. పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారి పై కుక్కలు దాడికి పాల్పడుతుండటంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఖానాపురంలో ఐదుగురు పై దాడి..: గడచిన మూడు రోజుల్లోనే ఖానాపురం గ్రామంలో ఐదుగురి పై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. గ్రామపంచాయతీ పరిధిలోనే ఈ సంఘటనలు జరిగాయి. ఇటీవల పని కోసం గ్రామానికి వలస వచ్చిన ఇద్దరి పై దాడి చేయగా, బిక్షం ఎత్తుకునే మరో మహిళ పై దాడి చేశాయి. వస్తువులను అమ్మేందుకు వచ్చిన మరో ఇద్దరిని గాయపరిచాయి. అలాగే గ్రామం లోని పెద్దవాళ్ల పై పిల్లల పై దాడి చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. చిన్నారులను బయటకు పంపించాలంటేనే ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. వీధి కుక్కల దాడిలో పలువురు మృత్యువాత పడిన సంఘటనలు కూడా ఇటీవల మనం రాష్ట్రవ్యాప్తంగా చూస్తున్నాం. దీంతో ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి వీధికుక్కల దాడుల నుండి ప్రజలను కాపాడాలని నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## వేములవాడ భీమేశ్వర ఆలయంలో ప్రభుత్వ విప్ సందర్శనం - భద్రతా సదుపాయాల ప్రారంభం

**వేములవాడ,తెలంగాణ దిశ :**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని ఈరోజు ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మరియు వేములవాడ ఏఎస్పీ శేషాద్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న వారికి వేద పండితులు వేదాశీర్వచనం అందించారు.ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామివారి శేష వస్త్రం మరియు లడ్డు ప్రసాదం అందజేశారు.తరువాత ఆలయ భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలు, 15 హ్యాండ్ మెటల్ డిటెక్టర్లు,5 డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ప్రభుత్వ విప్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆయన అధికారులకు సూచించారు.భక్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్,ఆలయ ఈఈ రాజేష్,డీఈ రఘునందన్,మైపాల్ రెడ్డి,ఏఈ రామకృష్ణారావు,ఆలయ ఏఈఓలు బ్రహ్మంగారి శ్రీనివాస్,జయకుమారి,జి. అశోక్ కుమార్,పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ,శ్రీకాంతాచార్యులు,ఇతర ఆలయ ఉద్యోగులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టికెట్ టూ ఫినాలే టాస్క్‌లతో ఆసక్తికరమైన ఎపిసోడ్..




బిగ్ బాస్ తెలుగు 9 మంగళవారం ఎపిసోడ్ పూర్తిగా టికెట్ టూ ఫినాలే టాస్క్‌లతో సందడిగా సాగింది. ఫినాలేకు ఒక అడుగు దూరంలో ఉన్న ఈ దశలో హౌస్‌మేట్స్ ప్రతి ఒక్కరూ తమ స్ట్రాటజీలను తెరపైకి తీసుకువస్తూ ఆటను మరింత వేగవంతం చేశారు. టాస్క్‌లలో గెలిచిన కంటెస్టెంట్‌కు డైరెక్ట్ ఫైనల్ ఛాన్స్ లభించనుండడంతో ప్రతి రౌండ్ కఠినంగా మారింది. మొదటి రౌండ్‌లో హౌజ్ నిర్ణయం మేరకు రీతూ చౌదరీ, కళ్యాణ్, ఇమ్మాన్యుయేల్‌కు 'కనుక్కోండి చూద్దాం' అనే లెక్కల టాస్క్ ఇవ్వబడింది. ప్లస్, మైనస్ కార్డులుతో ఉన్న బోర్డులో బిగ్ బాస్ చెప్పిన నంబర్లను గుర్తించడం ఈ టాస్క్ లక్ష్యం. వీరిలో వేగంగా లెక్కలు పేర్చిన ఇమ్మాన్యుయేల్ ఈ రౌండ్‌లో విజయం సాధించాడు. అయితే రీతూ కనీస లెక్కలు కూడా చెప్పలేక జీరో స్కోర్‌తో ఓడిపోవడం హౌజ్‌లో నవ్వులు పూయించింది. ఆమె సమాధానాలు వింతగా ఉండటంతో బిగ్ బాస్ కూడా షాక్ అయ్యాడు. విజయం సాధించిన ఇమ్మాన్యుయేల్ తదుపరి రౌండ్‌లో సంజనాను ఛాలెంజ్ చేశాడు. ఆమెకి ఇష్టం లేకపోయినా చివరకు అతని మాటకి సర్దుకుపోయి టాస్క్‌లో పాల్గొంది. బాల్ ఆధారంగా జరిగిన ఈ గేమ్‌లో సంజనా పోరాడినా, చివరకు ఓటమి చవిచూసింది. రెండు రౌండ్లు వరుసగా గెలిచిన ఇమ్మాన్యుయేల్ తన బాక్స్‌లను విస్తరించుకుంటూ ఫినాలే రేసులో ముందంజలో నిలిచాడు. ఓటమి పట్ల సంజనా భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకోవడం హౌజ్‌లో భావోద్వేగ వాతావరణాన్ని సృష్టించింది. మూడో రౌండ్‌లో భరణి, తనూజ, డీమాన్ పవన్ మధ్య హెూరాహెూరీ పోరు నెలకొంది. ల్యాండ్‌లో ఎక్కువగా ఫ్లవర్స్ నాటాల్సిన ఈ టాస్క్ తీవ్ర ఉత్కంఠను రేకెత్తించింది. డీమాన్ పవన్ ఎంత ప్రయత్నించినా తనూజను ఓడించలేకపోయాడు. ఆమె అద్భుతమైన వేగంతో 59 పుష్పాలు నాటి స్పష్టమైన లీడ్‌తో విజయం సాధించింది. తదుపరి రౌండ్‌లో ఆమె సుమన్ శెట్టిని ఢీ కొట్టనుంది. ఫినాలే దశకు దగ్గరవుతున్న కొద్దీ కంటెస్టెంట్లు తమ స్ట్రాటజీలను బహిర్గతం చేస్తున్నారు.

తనూజ నామినేషన్‌లో అరవడం పట్ల ఇమ్మాన్యుయేల్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. మరోవైపు టికెట్ టూ ఫినాలే రేస్‌లో సుమన్ శెట్టి, భరణి కలిసి ప్లాన్స్ వేసుకుని, బలమైన ప్లేయర్లైన ఇమ్మాన్యుయేల్, కళ్యాణ్, డీమాన్‌లతో టాస్క్‌లకు వెళ్లొద్దని మాట్లాడుకున్నారు. ఇదే సమయంలో ఇమ్మాన్యుయేల్, పవన్, రీతూ కలిసి సుమన్ శెట్టి సైలెంట్ గేమ్ గురించి చర్చించుకోవడం హైలైట్‌గా నిలిచింది. అన్ని వైపుల నుంచి స్ట్రాటజీలు, భావోద్వేగాలు, దాడులు, సమాధానాలతో బిగ్ బాస్ హౌస్ మంగళవారం టాస్క్ మరింత ఆసక్తికరంగా మారింది. ఫినాలేకు దరికి చేరిన ఈ సమయంలో కంటెస్టెంట్ల అసలు నైజాలు, గేమ్ ప్లాన్లు స్పష్టమవుతున్నాయి. టికెట్ టూ ఫినాలే రేస్‌లో ఎవరు నిలుస్తారో చూడాలి.

# సినిమా..


## సంచలనమే సరిహద్దుగా 'అఖండ 2'




బాలకృష్ణ అభిమానులంతా ఇప్పుడు 'అఖండ 2' సినిమా కోసం చేస్తున్నారు. బోయపాటి దర్శకత్వం వహించిన ఈ సినిమాపై ఒక రేంజ్ లో అంచనాలు ఉన్నాయి. గతంలో వచ్చిన 'అఖండ' భారీ విజయాన్ని సాధించడంతో, సహజంగానే సీక్వెల్ కోసం అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇంతవరకూ బోయపాటి – బాలకృష్ణ కాంబినషన్లో వచ్చిన ప్రతి సినిమా, వసూళ్ల కొత్త రికార్డులను తిరగరాయడం మరో కారణం. బోయపాటి – బాలకృష్ణ కాంబినేషన్లో వచ్చిన 'అఖండ' తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాకుండా, ఓవర్సీస్ లోను తన సత్తాను చాటుకుంది. 10 రోజులలోనే ఈ సినిమా 100 కోట్ల క్లబ్ లోకి చేరిపోవడం విశేషం. తొలిసారిగా తెరపై బాలయ్య 'అఘోర'గా కనిపించడం .. ఆయన మాస్ యాక్షన్ కి ఆధ్యాత్మిక శక్తి తోడు కావడం .. బోయపాటి డిజైన్ చేసిన యాక్షన్ సీన్స్ .. తమన్ నేపథ్య సంగీతం ఈ సినిమా విజయంలో ముఖ్యమైన పాత్రను పోషించాయి. అలాంటి ఆ సినిమాకి సీక్వెల్ గా ఈ నెల 5వ తేదీన 'అఖండ 2' థియేటర్లలోకి దిగిపోతోంది.

బాలకృష్ణ కెరియర్ ను ఒకసారి పరిశీలిస్తే, ఆయన సినిమాలు డిసెంబర్ లో వచ్చినా .. జనవరిలో విడుదలైనా బ్లాక్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. 'అఖండ' కూడా 2021లో డిసెంబర్ లో వచ్చిందే. ఆ సెంటిమెంట్ తోనే ఇప్పుడు ఈ సీక్వెల్ కూడా డిసెంబర్ లో రంగంలోకి దిగుతోంది. 200 కోట్ల రూపాయాల బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమా, సంచలనమే సరిహద్దుగా దూసుకుపోవడం ఖాయమనీ, రికార్డు స్థాయి వసూళ్లు రాబట్టడం ఖాయమని అంటున్నారు. అభిమానుల అంచనాలను ఈ సినిమా ఎంతవరకూ అందుకుంటుందనేది చూడాలి మరి.

## ఇది ధనుష్‌కు మాత్రమే సొంతమైన ఘనత



ఒక స్టార్ హీరో నుంచి ఒకే ఏడాది మూడు సినిమాలు రిలీజ్ కావడమే అరుదైన విషయం. అలాంటిది వేర్వేరు భాషల్లో ఆ మూడు సినిమాలు చేయడం.. ఆ మూడూ ఆయా భాషల్లో విజయవంతం కావడం ఇంకా అరుదైన ఘనతే. తమిళ స్టార్ హీరో ధనుష్‌కు ఈ రికార్డు సొంతమైంది. అతను ఈ ఏడాది జూన్‌లో 'కుబేర' చిత్రంతో పలకరించాడు. 'సార్' తర్వాత అతను చేసిన రెండో తెలుగు చిత్రమిది. శేఖర్ కమ్ముల రూపొందించిన ఈ చిత్రం తెలుగులో మంచి విజయం సాధించింది. తమిళంలో మాత్రం 'కుబేర' సరిగా ఆడలేదు. స్టార్‌పవర్ లేకపోతే అంతేగా! ఆ తర్వాత ధనుష్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఇడ్లీ కడై' సినిమా అక్టోబరు మొదటి వారంలో రిలీజైంది. ఆ చిత్రం తెలుగులో కూడా విడుదలైనప్పటికీ.. ఇక్కడ సరిగా ఆడలేదు. కానీ ధనుష్ సొంత భాష అయిన తమిళంలో పెద్ద హిట్టే అయింది. ఓటీటీలోకి వచ్చాక ఈ సినిమాకు మరింత ఆదరణ దక్కింది. దర్శకుడిగా వరుసగా నాలుగో చిత్రంతోనూ అతను సక్సెస్ అందుకున్నాడు. ఇప్పుడిక 'తేరే ఇష్క్ మే' సినిమాతో ధనుష్ హిందీలో కూడా జయకేతనం ఎగురవేశాడు. తనకు 'రాన్‌జానా' రూపంలో మరపురాని సినిమాను అందించిన ఆనంద్.ఎల్.రాయ్ దర్శకత్వంలో ధనుష్ నటించిన చిత్రమిది. కృతి సనన్ కథానాయిక. ఇంటెన్స్ టీజర్, ట్రైలర్‌లతో ఆకట్టుకున్న 'తేరే ఇష్క్ మే' గత శుక్రవారమే మంచి అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రానికి పాజిటివ్ రివ్యూలు, టాక్ వచ్చాయి. తొలి రోజు ఇండియాలో రూ.15 కోట్ల నెట్ వసూళ్లతో 'తేరే ఇష్క్ మే' మంచి ఓపెనింగ్ వచ్చింది. తర్వాతి రెండు రోజుల్లోనూ ఈ సినిమా కలెక్షన్లు స్టడీగా ఉన్నాయి. ఫస్ట్ వీకెండ్లో ఇండియా వరకే హాఫ్ సెంచరీ కొట్టింది 'తేరే ఇష్క్ మే'. వీకెండ్ తర్వాత కూడా సినిమాకు మంచి రెస్పాన్సే వస్తోంది. ధనుష్‌కు బాలీవుడ్లో మరో హిట్ పడిందన్నది స్పష్టం. ఈ సినిమాలో తన నటనకు సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి. ఇలా ఒకే ఏడాది ఒక హీరో మూడు భాషల్లో హిట్లు కొట్టడం ఒక రికార్డని చెప్పొచ్చు. దీన్ని ఇంకెవ్వరూ బద్దలు కొట్టలేరేమో.

## మోగ్లీ పరాక్రమం



రోషన్ కనకాల కథానాయకుడిగా రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మోగ్లీ 2025' సాక్షి మడోల్కర్ కథానాయిక. 'కలర్‌ఫోటో'ఫేం సందీప్‌రాజ్ దర్శకుడు. టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మాతలు. ఈ నెల 12న సినిమా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఈ సినిమాపై అంచనాలు పెంచాయని మేకర్స్ అంటున్నారు. ఈ క్రమంలో అగ్ర కథానాయిక రష్మిక మందన్న ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ని లాంచ్ చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు. ఇందులో బండి సరోజ్ కుమార్ విలన్‌గా నటిస్తున్నారు. ఆయన పాత్రను పరిచయం చేస్తూ ట్రైలర్ మొదలైంది. ప్రశాంతమైన మోగ్లీ వాతావరణం, తన గర్ల్‌ఫ్రెండ్‌ని టీజ్ చేస్తున్న వ్యక్తికి మోగ్లీ వార్నింగ్ ఇవ్వడం.. బండి సరోజ్ కుమార్ ఆ ప్రాంతానికి పోస్టింగ్‌కు రావడం..హీరోయిన్ పట్లఆకర్షితుడు కావడం.. ఉద్రిక్తతలు పెరగడం.. ఈఅంశాలన్నీ ట్రైలర్‌లో చూడొచ్చు.చెవిటి, మూగ హీరోయిన్,అసాధారణ యువకుడు,రామాయణం శైలి కథనం ఈ ట్రైలర్‌లో కనిపిస్తున్నాయి. ఈ చిత్రానికి కెమెరా: రామ మారుతి ఎం, సంగీతం: కాలభైరవ, నిర్మాణం: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ.

## రీ రిలీజ్‌లోనూ 'బాహుబలి' రికార్డుల మోత..

ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి రూపొందించిన అద్భుత దృశ్యకావ్యం 'బాహుబలి' రీరిలీజ్‌లోనూ బాక్సాఫీస్ వద్ద తన సత్తా ఏమాత్రం తగ్గలేదని నిరూపించుకుంది. రెండు భాగాలను కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఇటీవల విడుదల చేయగా, ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఏకంగా రూ. 53 కోట్లు వసూలు చేసి సరికొత్త రికార్డు సృష్టించింది. రీరిలీజ్ అయిన సినిమా ఈ స్థాయిలో వసూళ్లు సాధించడం ఒక చారిత్రక విజయంగా ట్రేడ్ వర్గాలు అభివర్ణిస్తున్నాయి. ఏరియాల వారీగా వసూళ్ల వివరాలు చూస్తే, తెలుగు రాష్ట్రాల్లోనే ఈ చిత్రం రూ. 23 కోట్లు రాబట్టింది. కర్ణాటక, తమిళనాడు, కేరళ కలిపి రూ. 9.8 కోట్లు, హిందీలో రూ. 8.45 కోట్లు కలెక్ట్ చేసింది. ఓవర్సీస్‌లోనూ సత్తా చాటుతూ 12 కోట్ల రూపాయల గ్రాస్ వసూలు చేసింది. ప్రస్తుతం థియేటర్లలో ఉన్న కొత్త సినిమాలను కూడా వెనక్కి నెట్టి 'బాహుబలి' ఈ స్థాయిలో వసూళ్లు సాధించడం విశేషం. రాజమౌళి దర్శకత్వ ప్రతిభ, ప్రభాస్ స్టార్‌డమ్‌కు ప్రేక్షకులు మరోసారి బ్రహ్మరథం పట్టారని ఈ వసూళు రుజువు చేస్తున్నాయి. మొత్తం మీద 'బాహుబలి' రీరిలీజ్‌లో అత్యధిక గ్రాస్ రాబట్టిన చిత్రంగా నిలిచి, భారతీయ సినిమాలో తన స్థానం ఎప్పటికీ పదిలమని మరోసారి చాటిచెప్పింది.




## అత్తింటి ఫ్యామిలీతో సమంత.. గ్రాండ్ వెల్‌కమ్ చెప్పిన కుటుంబ సభ్యులు

టాలీవుడ్ ప్రముఖ నటి సమంత ఇటీవల దర్శక–నిర్మాత రాజ్ నిడిమోరును కోయంబత్తూరులోని ఇషా ఆశ్రమంలో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. గత నాలుగేళ్లుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే వార్తలు వినిపించినప్పటికీ, అధికారికంగా ఎలాంటి ధృవీకరణ రాలేదు. అయితే ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన పెళ్లి ఆ రూమర్స్‌న్నింటినీ నిజం చేస్తూ సమంత– రాజ్ కొత్త జీవితం ప్రారంభమయ్యేలా చేసింది. పెళ్లి వేడుకకు సంబంధించిన ఫోటోలు రెండు రోజులుగా సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ప్రత్యేకంగా, రాజ్ కుటుంబ సభ్యులతో కలిసి దిగిన ఒక ఫ్యామిలీ ఫోటో ప్రస్తుతం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రాన్ని రాజ్ నిడిమోరు సోదరి శీతల్ నిడిమోరు స్వయంగా సోషల్ మీడియాలో షేర్ చేశారు.ఆ ఫోటోలో సమంత, రాజ్, ఆయన తల్లిదండ్రులు, రాజ్ సోదరి శీతల్, ఆమె ముగ్గురు కుమారులు కనిపిస్తున్నారు. అయితే శీతల్ భర్త ఆ ఫోటోలో లేకపోవడం నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. ఈ ఫోటోను షేర్ చేసిన ఫ్యాన్స్ "ఇదే సమంత కొత్త ఫ్యామిలీ" అంటూ పలు కామెంట్లు చేస్తున్నారు. అయితే తొలుత ఫోటోను పోస్ట్ చేసిన శీతల్, ' అంటూ పెళ్లి జరిగిన ఆధ్యాత్మిక వాతావరణాన్ని కూడా ప్రస్తావించారు. దీనికి సమంత "లవ్ యూ" అంటూ స్పందించడంతో ఈ ఫ్యామిలీ బాండ్‌పై నెటిజన్లు హృదయపూర్వకంగా స్పందిస్తున్నారు. సమంత– రాజ్ పెళ్లికి సంబంధించిన ఇతర ఫోటోలని కూడా షేర్ చేయండని ఆమె ఫ్యాన్స్ కోరుతున్నారు. అయితే సమంత క్రిస్టియన్ అయిన సమంత హిందూ ధర్మాన్ని గౌరవిస్తూ అమ్మవారి గుడిలో ప్రత్యేకంగా పెళ్లి చేసు కోవడం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. లింగ భైరవి దేవత పట్ల సమంతకు ఉన్న లోతైన ఆధ్యాత్మిక అనుబంధం వల్లే సమంత అక్కడ పెళ్లి చేసుకుందని అంటున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215